నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
04 మే
2024
పేజీలు 12

గుంటూరు
పల్నాడు

## కూటమి అభ్యర్థుల విజయం కోసం పని చేయాలని నిర్ణయం




# గుంటూరులో ఎన్డీఏ కూటమి కాపు నేతల సమావేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మన ప్రాంతాన్ని మనం కాపాడుకోవటం మన చేతుల్లో ఉందని తెదేపా నేత వంగవీటి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం పత్తిపాడు నియోజకవర్గంలోని ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఆయన వెంట గుంటూరు తెదేపా పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పత్తిపాడు తెదేపా అభ్యర్థి రామాంజనేయులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బటన్ నొక్కి జగన్మోహన్ రెడ్డి అలసిపోయారన్నారు ఈనెల 13న బటన్ నొక్కి జగన్ రెడ్డిని వెనక్కు పంపిద్దాం కులాన్ని స్వార్థం కోసం వాడుకుని పదవులు పొందితే కొంతకాలమే వంగవీటి రంగా మాత్రం ప్రజల కోసం నిలబడటం వల్లే ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. ఓట్లు చీలకూడదని పవన్ తక్కువ సీట్లు తీసుకున్నారు జగన్ రెడ్డి సిద్ధం అంటే జనసైనికులు సై అంటున్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించే బాధ్యత అందరం తీసుకుందాం ఈ ప్రాంత సమస్యలను గల్లా జయదేవ్ పార్లమెంటులో వినిపించారనీ. చెప్పారు అదే విధంగా ఇప్పుడు పెమ్మసాని చంద్రశేఖర్ ముందుకు రావటం ఎంతో మంచిదన్నారు. ఆగిపోయిన అమరావతి నిర్మాణం ముందుకు పడాలంటే పెమ్మసాని గెలవాలి గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేస్తున్న పిడుగురాళ్ల మాధవిని

మిగతా 3లో

### మామూళ్ల మత్తులో అధికారులు

- ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న మట్టి మాఫియా
- మట్టి మాఫియా కను సనల్లో అధికారులు
- మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని స్థానికులు గగ్గోలు
- గుంతలతో పశువులకు కాపరులకు ప్రాణ నష్టం

# చెరువును మింగేస్తున్నారు

**నూజెండ్ల మేజర్ న్యూస్:** పదికిపైగా ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకుని, ఎక్సకవేటర్‌తో మట్టి తవ్వి తరలిస్తున్నారు.పట్టపగలు ట్రాక్టర్లలో మట్టి రవాణా అవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు అంటున్నారు. చెరువులో తవ్విన మట్టిని చుట్టు పక్కల గ్రామాల్లో ఖాళీ స్థలాలను ఎత్తు చేయడానికి, ఇళ్ల పునాదులను నింపడానికి చేయడానికి తరలిస్తున్నారు. చెరువు నుంచి వున్న దూరాన్నిబట్టి ట్రాక్టర్ మట్టి రూ.700 నుంచి రూ.1000 రూపాయలు వరకు విక్రయిస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం

మిగతా 3లో



ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలోని పాత చెరువు కొమ్మపాలెం, కొత్త చెరువుకొమ్మపాలెం గ్రామాలకు చెందిన చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు.

## పోలింగ్ బూతులకు ఈవీఎంల కేటాయింపు పై కలెక్టర్ సమీక్ష



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో శుక్రవారం.గుంటూరు పార్లమెంట్ ఎన్నికలకు అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన ఈవీఎంలను పోలింగ్ బూత్ లకు కేటాయింపు కోసం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తాడికొండ, ప్రత్తిపాడు,గుంటూరు వెస్ట్, గుంటూరు ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గముల ఎన్నికల పరిశీలకులు కార్తీకా, మంగళగిరి, పొన్నూరు, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గముల ఎన్నికల పరిశీలకులు

మిగతా 3లో



తాడికొండలో భారీ మెజార్టీతో మేకతోటి సుచరిత గెలుపొందనున్నట్లు నిఘా వర్గాల నుండి అందుతున్న సమాచారం. తాడికొండ నియోజకవర్గం పై సమగ్ర రిపోర్టు పై ముఖ్యమంత్రి జగన్ ఆరా తీసినట్లు తెలిసింది. వైసీపీ వెన్నుపోటుదారుల కుట్రలు , రాజధాని ఎఫెక్ట్ ని సైతం ఒంటరిగా ఢీకొని తాడికొండలో సుచరిత చరిత్ర సృష్టించనున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. జగన్ , జనం మెచ్చిన లీడర్ మేకతోటి సుచరిత. సౌమ్యురాలిగా , మంచి మనసున్న నేతగా ఆమెకు గుర్తింపు ఉంది.

# సింగిల్‌గా.. సివంగిలా..!

**గుంటూరు మేజర్ న్యూస్ :** అవినీతి మచ్చ లేని స్వచ్ఛమైన రాజకీయ నాయకురాలు. గుంటూరు జిల్లా రాజకీయాల్లో శత్రువు సైతం సలాం కొట్టే నైజం ఆమె సొంతం. ఇప్పటికే తాడికొండలో సుచరిత గెలుపొందారని, ఒంటిచేత్తో వైసీపీకి పూర్వ వైభవం తెచ్చారని చెబుతున్నారు. వైసీపీ ఓటమికి జత కట్టిన వెన్నుపోటు దారులు , ప్రతిపక్ష కూటమి పార్టీలు జూన్ 4 వ తేదీన ఖంగు తినబోతున్నారని విశ్వసనీయంగా తెలిసింది. తాడికొండ నియోజకవర్గంలో

మిగతా 3లో

- భారీ మెజారిటీతో సుచరిత విజయం ఖాయమైనట్లు నిఘా వర్గాల నివేదికలు
- తాడికొండ సమగ్ర నివేదిక పై ఆరా తీసిన ముఖ్యమంత్రి జగన్
- శత్రువు సైతం సలాం కొట్టే సంస్కారం సుచరిత సొంతం
- జగన్ , జనమే ఆమె బలం



## టిడిపి తోనే మైనార్టీలకు లబ్ది



తాడికొండ, మేజర్ న్యూస్ : తాడికొండ నియోజకవర్గం, తాడికొండ మండల పరిధిలోని పొన్నేకల్లు గ్రామంలో మైనార్టీ ఏరియాలో గుంటూరు పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ గని, తాడికొండ మాజీ ఎంపీపీ షేక్ రిజ్వాన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రిజ్వాన మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వం అధికారం రాగానే ప్రతి మహిళకి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు వారికి ప్రతినెల 1500 రూపాయలు ఆడబిడ్డ నిధి, బస్సులో ఉచిత ప్రయాణం మహిళల కోసం ప్రత్యేకంగా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం ఇస్తామని చెప్పడం జరిగింది. ప్రతి పేద కుటుంబంలో ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలు చంద్రన్న పెళ్లి కానుక, గ్రామంలో షాదిఖాన మరమత్తులకు ప్రభుత్వం అధికారంలో రాగానే తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ద్వారా చేయిస్తామని రేపు జరగబోయే శాసనసభ ఎన్నికల్లో తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ కి ప్రతి ఒక్కరికి ఓటు వేసి గెలిపించవలసిందిగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు మైనార్టీ కార్యదర్శి రఫీ, మోయుద్దిన్, జానీ భాషా, బర్కత్ అలీ, నిడుముక్కల భాషా,మైనార్టీ నాయకులు మహిళలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా తాడికొండ నరసింహారావు జన్మదిన వేడుకలు



గుంటూరు,మేజర్ న్యూస్ : బీసీబహుజన ఫ్రంట్, నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాడికొండ నరసింహారావు 55వ పుట్టినరోజు సందర్భంగా అరండల్ పేట పూలే అంబేద్కర్ జ్ఞానమందిరంలో బీసీ బహుజన ఫ్రంటు ఆధ్వర్యంలో దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడమైనది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ హాజర య్యారు ఈ సందర్భంగా తాటికొండ నరసింహారావు గురించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బడుగు వర్గాల సంక్షేమం కొరకు హక్కుల సాధనకై పులి అంబేద్కర్ పెరియార్ బాటలో పయనిస్తూ శ్రమిస్తున్న నరసింహారావు ఎంతైనా అభినందనీయులైన ప్రశంసించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలో కేక్ ని కట్ చేసి ఆనంద ఉత్సవాల మధ్య బహుజన నాయి బ్రాహ్మణ మహిళా సంఘాల నేతలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూపూడి శ్రీనివాసరావు, పరిమి ప్రశాంతి,టి శ్రీను,గుంటుపల్లి అనిల్, కే జయసుధ, ముప్వ బుజ్జమ్మ సముద్రాల కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి బలపరిచిన పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు రూరల్ మండలంలో ఎన్డీఏ కూటమి బలపరిచిన గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు నియోజకవర్గ%శీ% టీడీపీ అభ్యర్థి రామాంజనేయులు, టీడీపీ నాయకులు వంగవీటి రాధాకృష్ణ లు శుక్రవారం సాయంత్రం సుడిగాలి పర్యటన చేశారు. ఎన్నికల సమయం దగ్గరపడటంతో బుడంపాడు, లాలుపురం, ఏటుకూరు, నల్లపాడు తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బిజెపి అభిమానులు పాల్గొన్నారు.

# మాదిగలను మోసం చేసిన జగన్ ను ఓడిస్తాం



తెనాలి,మేజర్ న్యూస్:మాదిగలను నమ్మించి మోసం చేసిన జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు.స్థానిక తెనాలి జనసేన పార్టీ కార్యాలయం నందు మాదిగ కుల సంఘాల జేఏసీ అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ,దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు, మాదిగ చర్మకార సంఘం రాష్ట్ర అధ్య క్షులు వేజెండ్ల సుబ్బారావు, బేడ బుడగ జంగా సంక్షేమ సంఘం అధ్యక్షులు వనం నాగేశ్వరరావు కూటమి ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ని శుక్రవారం కలిసి మద్దతు తెలియజేసి ఆయన చేతుల మీద మాదిగ కుల సంఘాలు జేఏసీ నేతల మద్దతు కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా పేరుపోగు వెంక టేశ్వ రరావు మాదిగ మాట్లా డుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నవరత్నాల పేరు మీద దారి మళ్లించి మాదిగల కు తెలియని అన్యాయం చేశారని విమర్శించారు. ఎస్సీలకు చెందిన 27 పథకాలు రద్దుచేసిన దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డిని ఈ ఎన్నికల్లో ఓడిం చాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ సాధించాల ంటే టిడిపి జనసేన బిజెపి కూటమికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు మాట్లాడుతూ దళిత ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి దళితులకు ఐదేళ్ల పాలనలో తీవ్ర అన్యాయం చేశాడని దళిత బిడ్డల సవాళ్లను డోర్ డెలివరీ చేసిన హంతకులకు అండగా నిలిచి బాధితులకు అన్యాయం చేశారని అన్నారు.ఐదేళ్లలో విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాలలో దళితుల అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని, దళిత బిడ్డల సవాలను డోర్ డెలివరీ చేసిన జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపి రేపు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి పంపాలని కోరారు.తెనాలి నియోజకవర్గం నాదెండ్ల మనోహర్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్మకార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేజెండ్ల సుబ్బారావు, బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కటేవరపు కోటేశ్వరరావు మాదిగ, డివిఎఫ్ తెనాలి మండల అధ్యక్షులు శుద్ధపల్లి శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి వైయస్ జగన్ తోనే సాధ్యం



పొన్నూరు మేజర్ న్యూస్ : అంబటి మురళి కృష్ణ గెలుపు కొరకు పట్టణంలో 19వ వార్డు , పాత పొన్నూరు సెంటర్ నుండి గాంధిబొమ్మ సెంటర్ ఆర్టీసీ డిపో ప్రాంతం, 4వ వార్డులో ని మార్కెట్ సెంటర్ నందు పలు వ్యాపారస్తుల, కార్మికులను మార్కెట్ ప్రాంతంలో కూరగాయల మార్కెట్ వద్ద రైతులతో మరియు మార్కెట్ వ్యాపారస్తులు పలువురు మార్కెట్ పెద్దలను కలిసి అంబటి మురళి కృష్ణ మరియు కిలారీ వెంకట రోశయ్య లను గెలి పించాలని కోరుతూ ఓటర్లను కలిసి శుక్రవారం విస్తృత ప్రచారం చేశారు.వైయస్సార్ పార్టీకి ఓటు వేయడం ద్వారా సంక్షేమ పథకాలు తిరిగి అమలు పరచుకుంటామని పొన్నూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణను గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన రావాలంటే లను గెలిపించాలని వారు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దవుతా యని, రాక్షస పాలన తిరిగి మొదలవుతుందని వారు తెలిపారు. నారా చంద్రబాబు హయాంలో ఏ ఒక్క సంక్షేమ పథకం సక్రమంగా అమలు చేయలేదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించాలని వారి కోరారు. విద్య వైద్యం వ్యవసాయ రంగాలలో సమూలమైన మార్పులు తీసుకురావడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య వైద్యాన్ని దగ్గర చేయడంతో పాటు వ్యవసాయ రంగంలోని రైతులకు ,వ్యవసాయ కూలీలను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పేదలకు సర్కారు బడుల ద్వారా ఇంగ్లీష్ విద్య, అమ్మ ఒడి ఉన్నత చదువులు చదివే విద్య పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవన విదేశీ విద్య అందించడం ద్వారా వారి కృషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. 2024 మేనిఫెస్టోలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను కొనసాగిం చడంతోపాటు వాటి స్థాయిని మరింత పెంచే విధంగా రూపొం దించడం జరిగిందని వారు పేర్కొ న్నారు. చేయగలిగింది మాత్రమే మేనిఫెస్టోలో ఏర్పాటు చేసి మేనిఫెస్టోను ఒక బైబిల్ గా భగవద్గీతగా ఖురాన్ గా భావిస్తూ తప్పకుండా నూటికి నూరు శాతం అమలుపరిచే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సుపరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అంబటి మురళీకృష్ణ ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోసియాలను గెలిపించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అంబటి మురళి కృష్ణ కుటుంబ సభ్యులు ప్రత్యూష, సందీప్ ,ప్రశాంతి లతోపాటు మాజీ కౌన్సిలర్లు మొహమ్మద్ సలీమా బేగం, గేరా కుమారి, అనిల కుమారి, షేక్ షర్మిల, విజయబాబు, బోయిన నాగరాజు ఏఎంసీ చైర్మన్ ఆకులు వెంకటేశ్వరరావు ,షేక్ పీరు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను కొనసాగించుకోవాలి



పొన్నూరు మేజర్ న్యూస్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన పున ప్రతిష్టించుకునేందుకు ప్రతి ఒక్కరూ వైకాపా అభ్యర్థులను ఓట్లేసి గెలిపించు కోవాలని వైయస్సార్సీపి అభ్యర్థి అంబటి మురళీ కృష్ణ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శు క్రవారం మండలపరిధిలోని నందూరు ,చిన్న ఇటికంపాడు వల్లభరాపా లెం, పెద్దపాలెం, మన్నవ గ్రామాలలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచా రాన్ని చేపట్టారు. అడుగ డుగునా పూలమాలలు పూలవర్షంతో హారతులతో ఆయనకు స్వాగతం పలి కారు. తనను ఓట్లు వేసి గెలిపిస్తే పొన్నూరు పట్టణ అభివృద్ధి పదంలో ముం దుకు తీసుకుపో తానన్నారు .రానున్న ఎన్నికలు పేదలకు పెత్తం దారులకు మధ్య జరిగే ఎన్నికలని, పేదల సంక్షేమం కొనసాగాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయాలని ఆయన కోరారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేయ డంతో పాటు విద్య ,వైద్యం, వ్యవసా య రంగాలలో సమూలమైన మార్పు లు తీసుకుని వచ్చి పేదలకు ఇంగ్లీష్ విద్య అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. వృద్ధులకు పెన్షన్లు రైతులకు రైతు భరోసా పంట రుణాలు, గిట్టుబాటు ధరలు కల్పించడం, విద్యార్థులకు అమ్మ ఒడి ఫీజు రియంబర్స్మెంట్ మహిళలకు ఆసరా డ్వాక్రా రుణమాఫీ తదితర పథకాలను అమలు చేయడం ద్వారా పేదల పక్షాన నెల నిలిచిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తిరిగి ఓట్లు వేయడం ద్వారా సంక్షేమ పాలన పునప్రతిష్టించు కోవాలని ఆయన కోరారు. పొరపాటున టిడిపికి ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని ఆయన పేర్కొన్నారు. ఓటు వేసేటప్పుడు ప్రతి ఒక్కరూ ఆలోచించుకొని ఓటు వేయాలని ఆయన కోరారు. ఓట్లు వేసి గెలిపిస్తే పొన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చి దిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువును మింగేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

చెరువులో నీరు పూర్తిగా ఎండిపోవడంతో చెరువు మట్టిని ఇష్టానుసారంగా గుంతలు పెట్టి మట్టిని ఎత్తడం జరుగుతుంది. ఇలా చేయడం వలన చెరువులో నీళ్లు చేరితే అందులో ఎక్కడ గుంతలు ఉన్నాయో అర్థమయ్యే పరిస్థితి ఉండదు. అలాగే చేపల సొసైటీ సభ్యులు చేపలు పోసి మళ్లీ వాటిని పట్టాలన్న ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా చేయడం వల్ల పశువులు నీళ్ళకు వెళ్లి ఆ గుంతలలో పడే ప్రమాదం కూడా లేకపోలేదు. వీటన్నింటినీ ఆలోచించకుండానే మట్టి మాఫియా వారి స్వలాభం కోసం ఇలా మట్టిని గుంతలుగా చేసి ఎత్తడం జరుగుతుంది.పంచాయతీ అధికారుల తీరు మాత్రం మాకు చేయి తడిపితే చాలు ఎన్ని ట్రిప్పులైనా ఎంతైనా ఎప్పుడైనా తరలించుకోవచ్చన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు చెరువుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు మట్టి మాఫియా ఏది చెపితే దానికే అధికారులు తలాడిస్తున్నట్టు తెలుస్తుంది. మట్టి మాఫియా కనుసైగల్లో ఇరిగేషన్, పంచాయతీ రెవెన్యూ అధికారులు నడుచుకుంటుంటే ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. చెరువులో మట్టి తరలింపు పారదర్శకంగా ఉండాలని ఉన్నతాధికారులు సూచించిన మార్గదర్శకాలను తుంగలో తొక్కి మట్టి మాఫియా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. చర్యలు తీసుకోవలసిన మైనింగ్, ఇరిగేషన్, పంచాయితీ,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం వారికి ఎంత మేరకు మామూలు ముట్టాయో తెలిపేందుకు నిదర్శనం. ఇలాగే చెరువు నుంచి మట్టిని తరలించుకొని పోతూ ఉంటే చెరువులో నీళ్లు నిలువ ఉండకుండా చుట్టూ ప్రక్కల రైతులు బోర్లు కూడా ఎండిపోయి పంట నష్టం వాటిల్లే ప్రమాదం కూడా లేకపోలేదని పలువురు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి మట్టి అక్రమ రవాణా పై దృష్టి సారించి మట్టి మాఫియా ఆగడాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

## పోలింగ్ బూతులకు ఈవీఎంల కేటాయింపు పై కలెక్టర్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి

నీరజ్ కుమార్ , గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పోలీస్ పరిశీలకులు సత్యరత్ అనురుధ్ పంకజ్, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు మ్రినల్ కుమార్ దాస్, తాడికొండ, మంగళగిరి, పొన్నూరు తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు రాధానాథ్ పురోహిత్, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ఎర్నే వినోద్ కుమార్ చంద్రాభాన్ ,గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల సంఘం ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం ద్వారా రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి పోటీలో ఉన్న అభ్యర్థులతో మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్ కు సంబంధించి వినియోగించే బ్యాలెట్ యూనిట్, కంట్రోల్, వీవీప్యాట్ యూనిట్లను మొదటి ర్యాండమైజేషన్ ద్వారా, అదనంగా కావాల్సిన బ్యాలెట్ యూనిట్ లను సప్లిమెంటరీ మొదటి ర్యాండమైజేషన్ ద్వారా జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు రాజకీయపార్టీల సమక్షంలో కేటాయించటం జరిగిందన్నారు. వీటిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ బూత్ లకు కేటాయించటం జరుగుతుందని, పోలింగ్ బూత్ లకు కేటాయించిన ఈవీఎం యూనిట్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు ఇవ్వటం జరుగుతుందన్నారు. జిల్లాలోని 1915 పోలింగ్ బూత్ లలో 1309 పోలింగ్ బూత్ లలో వెబ్ కాస్టింగ్ నిర్వహించటం జరుగుతుందని, 372 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లకు మైక్రో అబ్జర్వర్ ను నియమించటం జరిగిందన్నారు. ఇంకా ఏమైనా పోలింగ్ కేంద్రానికి ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని అభ్యర్థులు భావిస్తే వాటి వివరాలను పరిశీలకులకు అందిస్తే పరిశీలించి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం 85 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి, విభిన్న ప్రతిభావంతులకు ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకోవటానికి హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించిందని, జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2,347 మంది హెూం ఓటింగ్ విధానం ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవటానికి సమ్మతి తెలిపారన్నారు. హెూం ఓటింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభించటం జరిగిందని, పోటీలో ఉన్న అభ్యర్థులు , వారి ఏజెంట్లను హెూం ఓటింగ్ ప్రక్రియను పరిశీలించే అవకాశం ఉందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి చేసిన ఖర్చులను కలెక్టరేట్ లోని శంకరన్ హాలు వద్ద ఉండే వ్యయపరిశీలకులు మే 3వ తేది, 7వ తేది, 10వ తేది అందించాలన్నారు. గుంటూరు పార్లమెంట్ కు సంబంధించి ఈటీపీబీఎస్, పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన ఓట్లను కలెక్టరేట్ లోని ట్రెజరీలోని స్ట్రాంగ్ రూంలో అభ్యర్థుల సమక్షంలోనే భద్రపరచటం జరుగుతుందన్నారు. జిల్లాకు ఎన్నికల సంఘం నియమించిన సాధరణ, పోలీస్, వ్యయ పరిశీలకులను పోటీలో ఉన్న అభ్యర్థులు పోన్ ద్వారా అయిన స్వయంగా అయిన కలిసి ఎన్నికల సంబంధించిన అంశాలపై సూచనలు, పిర్యాదులు అందించవచ్చని, వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాధ్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఆర్వో బీమారావు, ఎక్స్పెండీచర్ నోడల్ అధికారి శివరామకృష్ణ, పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు పాల్గొన్నారు.



## సింగిల్ గా...సివంగిలా..!

మొదటిపేజీ తరువాయి

వైసీపీ విజయం సాధించబోతుందని నిఘా వర్గాల నుండి అందుతున్న సమాచారం. ఈ సమాచారం , సమగ్ర నివేదిక పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరా తీసినట్లు తెలిసింది. భారీ మెజార్టీ దిశగా అడుగులు వేసేందుకు తాడికొండ పై పూర్తి స్థాయిలో వైసీపీ అధిష్టానం దృష్టి సారించనున్నట్లు తెలిసింది. వైసీపీకి వెన్నుపోటు పొడిచి , తాడికొండలో వైసీపీ ఓటమికి కొందరు చేస్తున్న కుట్రలను తిప్పిగొట్టేందుకు సిద్ధమైనట్లు చెబుతున్నారు. ఇప్పటికే తాడికొండలో సుచరిత గెలుపు ఖాయమయ్యిందని , మెజార్టీ పెంచుకునే పనిలో సుచరిత వర్గం నిమగ్నమయ్యారని తెలుస్తోంది. మే 13 వ తేదీన జరిగే ఎన్నికల్లో తాడికొండలో సుచరిత భారీ మెజార్టీతో విజయం సాధించనున్నారని.. జూన్ 4 వ తేదీన తాడికొండ లో ఫ్యాన్ గాలి భారీగా వీయనున్నట్లు చెబుతున్నారు.

**మంచి మనసున్న నాయకురాలిగా**

సౌమ్యురాలిగా , మంచి మనసున్న నేతగా ముద్రపడిన మేకతోటి సుచరితను తాడికొండ అసెంబ్లీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియమించడంతోనే తాడికొండ లో వైసీపీకి పూర్వ వైభవం వచ్చిందని చెబుతున్నారు. సుదీర్ఘ కాలం ప్రత్తిపాడు శాసన సభ్యురాలిగా పనిచేసిన సుచరిత తాడికొండ నియోజకవర్గానికి స్థానికురాలు. ఎమ్మెల్యేగా , హెూం మంత్రిగా పనిచేసిన సుచరిత ప్రజల నుండి ఎనలేని మన్ననలు పొందారు. అవినీతి మరక అంటకుండ జాగ్రత్త పడ్డారు. రచ్చ లేని స్వచ్ఛమైన రాజకీయాలు చేశారు. కులమతాలకు అతీతంగా సేవే పరమావధిగా పనిచేశారు. వ్యాపారాలు , వ్యాపకలు లేని సుచరిత నిత్యం ప్రజలకు అందుబాటులో వుండే వారు. ప్రత్తిపాడులో నియోజకవర్గంలో సీఎం జగన్మోహన్ రెడ్డి , ప్రజలే తన బలంగా , ప్రజాసేవే తన ఆలంబనగా పనిచేశారు. మంచితనమే ఆమె రాజకీయం , మంచి మనసున్న నాయకురాలిగా గుర్తింపు ఆమె సొంతం.

**తాడికొండలో వైసీపీకి పూర్వవైభవం**

మేకతోటి సుచరితను తాడికొండ నియోజకవర్గానికి సమన్వయ కర్తగా నియమించాక వైసీపీలో నూతనుత్సాహం , నూతనుత్తేజం తొణికిసలాడింది. గ్రామ , గ్రామాన ... పల్లె పల్లెల్లో .. వీధి వీధిన కాలికి బలపం కట్టుకొని సుచరిత పర్యటించారు. వైసీపీ క్యాడర్ ను బలోపేతం చేశారు. పదవులు దక్కలేదనో , గౌరవం లేదనో ఏదో ఒక సాకుతో ఎన్నికల సమయంలో పార్టీకి వెన్నుపోటు పొడిచి , నాయకులు వైసీపీని వీడుతున్నా గ్రామాల్లోని వైసీపీ క్యాడర్ ని చెక్కు చెదరకుండా సుచరిత కాపాడుకోగలిగారు. గ్రామాల్లోని , మండలాల్లోని నాయకుల అవసరతలు , ఆకాంక్షలను నెరవేరుస్తూ తన వంతు సహాయ సహకారాలు అందించారు. తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్తగా సుచరితను నియమించాక తాడికొండలో సామాజిక సాధికార బస్సు యాత్ర , ఫిరంగిపురంలో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వైసీపీ అభ్యర్థిగా చేపట్టిన నామినేషన్ కార్యక్రమాన్ని ప్రతిపక్ష కూటమి పార్టీలు నివ్వెర పోయే విధంగా నిర్వహించి ప్రత్యర్థి వెన్నుల్లో వణుకు



పుట్టించారు. మండుటెండలో , కాళ్ళవాపులతో సైతం ఒంటిచేత్తో ఎన్నికల ప్రచార బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మే 13 వ తేదీన జరిగే ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారు.

**కుట్రలన్నీ భగ్నమయ్యే సమయం ఆసన్నం**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పదవులు రాలేదనో, టిక్కెట్లు దక్కలేదనో , గౌరవం లేదనో డొక్కా మాణిక్యవర ప్రసాద్ , కత్తెర హెన్రీ క్రిష్టినా ,కత్తెర సురేష్ వైసీపీనీ వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. హెన్రీ క్రిష్టినా గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ గా కొనసాగుతున్నారు. 2019 ఎన్నికల్లో తాడికొండ ఎమ్మెల్యే టిక్కెట్ క్రిష్టినాకు ఇవ్వలేక పోవడంతో అందుకు ప్రతిగా జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిని కట్టబెట్టి హెన్రి క్రిష్టినాను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సముచిత స్థానం , గౌరవం కల్పించారు. కాగా , తాడికొండ టిక్కెట్ తమకు దక్కలేదనే అక్కసుతో కత్తెర దంపతులు ఎన్నికల సమయంలో వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకొని ప్రచారం చేస్తున్నారు. వీరు అభ్యర్థులుగా వున్నా ఇంతగా ప్రచారం చేయరేమో అన్న రీతిలో టీడీపీ కోసం కత్తెర దంపతులు చెమతోడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక డొక్కా మాణిక్యవరప్రసాద్ ఏనాడూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచిన చరిత్ర లేదు. అయినా గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్ష పదవి ఇచ్చి డొక్కాను ముఖ్యమంత్రి జగన్ గౌరవించారు. కాగా , వైసీపీలో గౌరవం దక్కలేదని ఎన్నికల సమయంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. సుచరిత ఓటమికి తన వంతుగా అంతర్గతంగా కృషి చేస్తున్నారు. ఎస్సి మాదిగ , ముస్లిం సామాజిక వర్గానికి చెందిన గ్రామ స్థాయి నాయకులకు నిత్యం ఫోన్లు చేస్తూ వైసీపీని ఓడించండి అని సందేశాలు పంపుతున్నారు. కాగా , మేకతోటి సుచరితకు వున్న మంచి పేరు , చరిష్మా ముందు వీరు కుట్రలు నిలవవని నిఘా వర్గాల నుండీ అందుతున్న సమాచారం. తెనాలి శ్రావణ్ కుమార్ పైన వ్యతిరేకత తీవ్రంగా వుందని , కత్తెర దంపతులు , డొక్కా కుట్రలు అన్నీ భగ్నమయ్యి మే 13 వ తేదీన మేకతోటి సుచరిత భారీ మెజారిటీతో విజయం సాధ్దిస్తున్నట్లు ముఖ్యమంత్రి జగన్ వద్ద పక్కా సమాచారం ఉన్నట్లు తెలిసింది.

**తుళ్లూరు, తాడికొండలో అనూహ్యం...**

మేకతోటి సుచరిత ఫిరంగిపురంలో పుట్టి పెరిగారు. తాడికొండ నియోజకవర్గం ఆమె సొంత నియోజకవర్గం. ఈ కోవలోనే సుచరిత తాడికొండ నియోజవర్గానికి మారడానికి దోహదం చేసింది. ఫిరంగిపురం మండలంలో సుచరితకు తన తండ్రి నుండి వారసత్వంగా వస్తున్న మంచి పేరు , కుటుంబ నేపథ్యం , సొంత బలగం ఉంది. గత ఎన్నికల్లో ఫిరంగిపురం మండలంలో వైసీపీకి భారీ మెజార్టీ వచ్చింది. ప్రస్తుతం సుచరిత బరిలో నిలవడంతో ఈ మెజార్టీ రెట్టింపు అయ్యే అవకాశం వుందని చెబుతున్నారు. అయితే అనూహ్యంగా ఫిరంగిపురం మండలానికి మించి తుళ్లూరు , తాడికొండ మండలాల్లో వైసీపీకి మెజార్టీ దక్కే అవకాశం వుందని నిఘా వర్గాల నివేదికలో పొందుపరిచినట్లు సమాచారం. మేకతోటి సుచరితకు వున్న మంచి పేరు , గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన తెనాలి శ్రావణ్ కుమార్ పై వున్న వ్యతిరేకత , కూటమిలో బీజేపీ భాగస్వామ్యంతో ముస్లిం వర్గంలో టీడీపీ పై తిరుగుబాటు వెరసి కులాలు , వర్గాల వారీగా నిఘా వర్గాలు పొందుపరిచిన నివేదికలో తాడికొండలో మేకతోటి సుచరిత భారీ మెజారిటీతో విజయం సాధిస్తున్నట్లు పేర్కొన్నాయని విశ్వసనీయంగా తెలిసింది.

## గుంటూరులో ఎన్డీఏ కూటమి కాపు నేతల సమావేశం

మొదటిపేజీ తరువాయి

గెలిపించాలి విశ్రాంత ఐఏఎస్ బూర్ల రామాంజనేయులు ప్రత్తిపాడు నుంచి పోటీ చేస్తున్నారు ఆయన్ను అత్యధిగ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరముంది అమరావతే రాజధానిగా ఉండాలన్న నినాదాన్ని మనం చాటాలి చేయి చేయి కలుపు.. చేజారదు గెలుపు అన్న వంగవీటి రంగా మాటలు గుర్తు చేస్తున్నా కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటే వచ్చే ఐదేళ్లు వారు మన సమస్యలు పరిష్కరిస్తారు మీరు చూపించే అభిమానం ఈనెల 13న ఓటురూపంలో ఉండాలని కోరుతున్నా అని చెప్పారు పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ భావజాలం నాకు బాగా నచ్చింది, నాకు బాగా ఇష్టం అన్నారు. ఆయన ప్రజల కోసం వచ్చారు. నేను కూడా అందుకే వచ్చాను అని చెప్పారు నీతి, నిజాయతి ఉన్న ఎవరికైనాఆవేశం ఉంటుంది. అందుకే మేం కలిశాం ఎవరైనా కష్టంలో ఉంటే సాయం చేయటానికి ముందుకు వస్తారు అన్ని కులాల వారితో కలిసి పని చేయటం వల్లే ఈ స్థాయికి వచ్చాను ఎప్పుడో జరిగిన వర్గ వైషమ్యాలతో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ప్రజలు విడిపోయారు వంగవీటి రంగా కుమారుడు రాధా ఇప్పుడు మంచి ఆశయంతో తెదేపాలో ఉన్నారు విడదల రజిని ఒక్కసారి గెలిచినా విపరీతమైన వ్యతిరేకత మూటగట్టుకున్నారు మంత్రిగా విపరీతమైన అవినీతి చేసి.. ఆ డబ్బుతో గెలవాలని చూస్తున్నారు ఇప్పుడు ఓటమి భయంతోనే జగన్ కాపులకు సీట్లిచ్చారు జగన్ వద్ద ఉండాలంటే ఆత్మాభిమానం చంపుకుని పనిచేయాలి కేవలం కులం కాకుండా గుణం చూసి ఓట్లు వేయాలని ప్రజలను కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

## సి ఆర్ డి ఏ లింకు డాక్యుమెంట్లు పోయినవి..

**తుళ్లూరు మండలం రాయపూడి గ్రామ కాపరస్తుడు షేక్ చిన్న జాన్ సైదా కుమారుడు మాబు సుభాని కి సంబంధించిన సి ఆర్ డి ఏ లింకు డాక్యుమెంట్లు పోయినవి మందడం సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో 170/2024 విక్రయ దస్తావైజుకు సంబంధించి నాకు అనంతవరం సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో ఒకటో పుస్తకం లోని దస్తా వైజు నంబర్ 524/2018గా ఉన్న బండి అంజలి పేరున రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజులు మా గ్రామం రాయపూడి నుండి తుళ్లూరు సి ఆర్ డి ఏ కార్యాలయం వద్దకు ద్విచక్ర వాహనంపై వెళుచుండగా మార్గ మధ్యలో పోయినవి దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు**

**990 8655 748 ..**

## ఈవీఎంల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఈవిఎంల కమిషనింగ్ విధులు కేటాయించబడిన అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం స్థానిక ఏసి కాలేజీలో జరుగుతున్న తూర్పు నియోజకవర్గ ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ %ః% ఆర్ఓ మాట్లాడుతూ, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తూర్పు నియోజకవర్గ (95) అసెంబ్లీ ఈవిఎంల కమిషనింగ్ ఏసి కాలేజిలో జరుగుతుందని, కమిషనింగ్ కు సెక్టార్ అధికారుల వారీ భాధ్యతలు కేటాయించామన్నారు. విధులు కేటాయించబడిన ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా కమిషనింగ్ నిర్వహించాలన్నారు. కమిషనింగ్ లో ఏ సమస్య ఎదురైనా వెంటనే టెక్నికల్ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శనివారం పార్లమెంట్ ఈవిఎంల కమిషనింగ్ జరుగుతుందన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా డాక్టర్ కత్తెర సురేష్ కుమార్



గుంటూరు మేజర్ న్యూస్ : తెలు గుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా డాక్టర్ కత్తెర సురేష్ కుమార్‌ను నియమిస్తూ ఆంధ్రప్ర దేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజవరపు అచ్చం నాయుడు గురు వారం ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు వైసీపీ పార్టీలో దళితులు అంటే చిన్న చూపు ఉందని వారికి గౌరవం లేదన్నారు తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు సముచిత న్యాయం అందిస్తూ కలుపుకు పోతుంది అన్నారు తెలుగుదేశం అభ్యర్థుల విజయానికి తను తన భార్య జడ్పీ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు తెలుగుదేశం పార్టీ విజయమే తమ లక్ష్యం అన్నారు నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడటమే తన ఆశయమని చెప్పారు తనకు పదవి రావడానికి తోడ్పడిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు

## రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. గుంటూరు పొన్నూరు రోడ్డు, నల్లచెరువు, బుడంపాడు బైపాస్ ప్రాంతాల్లో 135 కార్లు, 22 క్యారేజ్ బస్సులు, 18 గూడ్స్ వాహనాలను తనిఖీ చేశారు. ఆర్టీవోలు గోపాల్, ప్రసాద్, ఎం వి ఐ లు రాఘవరావు, అనిల్ కుమార్, మల్లేశ్వరి, సంధ్య, సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రాడ్ బెండింగ్ మేస్త్రి పెరికల్ ప్రసాద్ మృతికి సంతాపం తెలిపిన ఏఐటీయూసీ నాయకులు

పొన్నూరు మేజర్ న్యూస్ : రాడ్ బెండింగ్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు పెరికల ప్రసాద్ అకాలమరణం కార్మికల కు తీరని లోటని ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి.రామారావు అన్నారు. పొన్నూరులో 22వ వార్డు లో ప్రసాద్ ఇంటివద్ద జరిగిన సంతాప సభలో రామారావు మాట్లాడుతూ రాడ్ బెడింగ్ మేస్త్రి గా పని చేస్తున్న కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే వారని అన్నారు. రాడ్ బెడింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిక్కిలి జాన్ అద్యక్షత వహించగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ ప్రసాద్ యూనియన్ కు చేసిన సేవలను కొనియాడారు. మొదట పెరికల ప్రసాద్



మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెరికల ప్రసాదు కు వయస్సు 53 సంవత్సరాలు ఆయనకు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు సంతా నమని తెలిపారు. మృతి చెందిన ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమములో యూనియన్ నాయకులు సురేష్, శరత్ బాబు, అన్నవరపు విజయకుమాక్, రామయ్య, కన్న, మరి యదాసు, పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు గుమ్మ రోశయ్య, నాయకులు గుంపుల విజయేంద్ర రావు, (చిన్నామేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు తెదాపాలోని సముచిత స్థానం



తుళ్లూరు మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి తెలుగుదేశం పార్టీలోనే సము చిత స్థానం న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు . శుక్రవారం రాజధాని ప్రాంతమైన మండల కేంద్రంలో ఎన్డీఏ కూటమి నేత తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు . పెద్ద ఎత్తున రాజధాని ప్రాంత అమరావతి రైతులు మహిళలు ఆయనకు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. రోడ్ షోలో పాల్గొన్న ఆయన ప్రజలకు ఓటర్లకు అభివాదం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు రాజధాని ప్రాంతంలో చీకట్లు తొలగిపోతాయని శ్రావణ్ కుమార్ అన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఈ ప్రాంత రైతాంగానికి, కూలీలకు ,బడుగు బలహీన వర్గాలకు, సముచిత స్థానం కల్పించేది తెలుగుదేశం పార్టీలోనే అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ ఉమ్మడి మేనిఫెస్టోలో పేద బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వీసామని అన్నారు .చీకటి జీఓ లతో రాష్ట్ర ప్రజలను నిరంతరం మోసం చేస్తున్నాడని జగన్మోహన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు . ఒక్క ఇటుక కూడా వెయ్యని వైసీపీ నేతలు ఈ ప్రాంతంలో ఓట్లు ఏ విధంగా అడుగుతారని ప్రశ్నించారు. రాజధాని అమరావతిని ధ్వంసం చేస్తామని జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని ఈ ప్రాంత ప్రజలు ఎలా స్వాగతిస్తారో చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలదొయాలని ఓటర్లకు తెనాలి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు నిత్యం అవినీతి అరాచకం వైసిపి నైజమని అన్నారు .రానున్న ఎన్నికలలో వైసిపి నేతలను తరిమికొట్టాలని శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు అదే విధంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా గుంటూరు ఎంపీ గా పోటీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ కు నాకు తెలుగుదేశం పార్టీ గుర్తు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రాన్ని అదోగతిపాలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మరోసారి పీఠం ఎక్కితే రాష్ట్రం లో ఉన్న సంపదనంతా దోచుకుపోతాడని శ్రావణ్ కుమార్ తీవ్రమైన విమర్శలు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా రాష్ట్ర ప్రజల యొక్క భూములను దోచుకునేందుకు జగన్మోహన్ రెడ్డి పన్నాగం పన్నాడని విమర్శించారు. తప్పకుండా ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఐ టి డి పి నేత నెలకుదుటి చందు తెలుగు యువత ఉపాధ్యక్షుడు మూల్పూర్ నరేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు. ఈ ప్రాంత ప్రజలు టిడిపి నేతలు శ్రావణ్ కుమార్ కు ఘనమైనటువంటి స్వాగతం పలికారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు గ్రామ పార్టీ టిడిపి అధ్యక్షుడు కాటా అప్పారావు. కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు బండ్ల పట్టాభి రామయ్య, ఉప్పలపాటి సాంబశివరావు, జొన్నలగడ్డ కిరణ్, పువ్వాడ సుధాకర్,, బిజెపి తాడికొండ నియోజకవర్గం కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, జనసేన మండల అధ్యక్షుడు ఎర్రగోపు నాగరాజు ,మహిళా నేతలు మైనేని గిరిజ, ఎర్రమనేని నాగమల్లేశ్వరి, కామినేని గోవిందమ్మ గుంటూరు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఆర్దల సదాశివరావు, మండలంలోని వివిధ స్థాయి నేతలు కార్యకర్తలు అమరావతి రైతులు మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని తెలుగుదేశం పార్టీ గెలవాలని నినాదాలు చేశారు

## లికూటమి ప్రభుత్వంతోనే గుంటూరు తూర్పు అభివృద్ధి - మొహమ్మద్ నసీర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం ఏడవ డివిజన్ గుంటూరు వారి తోటలో ఇంటింటికి తిరుగుతూ కూటమి పార్టీ ల మేనిఫెస్టోను టిడిపి జనసేన బిజెపి నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేస్తున్న గుంటూరు తూర్పు నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని గుంటూరు వారి తోటలో ఎక్కువగా వ్యాపార సముదాయం, హాస్పిటల్స్ ఉన్నాయని ఇక్కడ స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు ఎన్నో ఇబ్బందులకి గురువాత్తున్నారని ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య చాలా ఉందని సరైన పార్కింగా సదుపాయం లేకపోవటంతో ప్రజలు ఇబ్బందులకి గురవుతున్నారని కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ సమస్యకి పరిష్కారం చూపొతామని తెలియచేసారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు sk ఖుదుస్, ఉస్మాన్, కొనకళ్ళ సత్యం,గౌస్,కొత్తూరు వెంకట్, కోటేశ్వరరావు, ఫరూక్, రజాక్, మన్నెం శ్రీను, పద్మావతి, బాజీ,జాఫర్ తదితరులు పాల్గొన్నారు

## గుంటూరు తూర్పులో హెూమ్ ఓటింగ్ పరిశీలన

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 73 శాతం హెూం ఓటింగ్ ని శుక్రవారం పూర్తి చేయడం జరిగిందని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం చౌత్రా సెంటర్ లో జరుగుతున్న హెూం ఓటింగ్ ని తూర్పు నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఎలక్షన్ ఏజంట్ల సమక్షంలో కమిషనర్ %ః% ఆర్ఓ పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ %ః% ఆర్ఓ మాట్లాడుతూ, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా హెూం ఓటింగ్ విధానంను కేంద్ర ఎన్నికల సంఘం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం హెూం



ఓటింగ్ కి అమలు చేస్తున్న మార్గదర్శకాల మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 97 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. హెూం ఓటింగ్ నిర్వహణకు సీనియర్ గెజిటెడ్ అధికారులతో 5 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. శుక్రవారం ప్రార ంభమైన హెూం ఓటింగ్ లో 97 మంది ఓటర్లకు గాను 71 మంది ఓట్లు పోల్ చేసి 73 శాతం పోలింగ్ జరిగింద న్నారు. శనివా రం హెూం ఓటింగ్ లో మిగిలిన వారి ఓట్లు పోల్ చేయ డానికి చర్యలు తీసుకుంటామన్నారు. హెూం ఓటింగ్ ప్రక్రియలో అధికారులతో పాటుగా తూర్పు నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఎలక్షన్ ఏజంట్లు కూడా పాల్గొని ఎన్నికల సరళిని పరిశీలించారని తెలిపారు.

# జగన్ కు బొమ్మ కనపడాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'తాతలు, తండ్రులు ఇచ్చిన ఆస్తులపై ఈ ప్రభుత్వానికి ఎలాంటి అధికారం ఉండదు. కానీ పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు ముద్రించి మరి ఇవ్వడం వెనక ఆంతర్యం ఏమిటి? చివరకు సర్వే రాళ్లపైన ఆయన బొమ్మ వేయించుకున్నారు ఎక్కడబడితే అక్కడ బొమ్మలు వేయించుకున్న జగన్ కు రేపు ఎన్నికల్లో ప్రజలకు పెద్ద బొమ్మ వేస్తారు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండలంలో నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బోర్ల రామాంజనేయులు గారితో కలిసి పెమ్మసాని శుక్రవారం పర్యటన నిర్వహించారు. పర్యటనలో భాగంగా 16 గ్రామాల్లో ఇరువురు నాయకులు ప్రచారం నిర్వహించారు. పర్యటన నిర్వహించిన ప్రతి గ్రామంలోని మహిళలు, వృద్ధులు, యువకులు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. గ్రామ గ్రామాన భారీ గజమాలతో ఆహ్వానం పలుకుతూ సత్కరించారు. పరిటాల లో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం అమలు చేయబోతున్న ల్యాండ్ యాక్టింగ్ చట్టం ప్రకారం త్వరలో ప్రజల భూములన్నీ తనవే అని జగన్ లాక్కున్నా ఆశ్చర్యపోనవసరం లేదు. మునిగిపోయే పడవలాంటి వైసిపికి వేసే ఓటు మురిగిపోబోతుంది. దయచేసి అందరూ సహకరిస్తే పార్టీలకు అతీతంగా అందరికీ లబ్ధి చేకూరేలా చూసే బాధ్యత టిడిపితీసుకుంటుంది. ఫేక్ న్యూస్ జగన్ నన్ను ఏమీ అనలేక, ఏం చేయాలో తెలియక ఈ వైసీపీలో ప్రభుత్వం ఫేక్ న్యూస్ ఉదంతాలకు తిరిగి తెరతీసింది. మహా న్యూస్, ఈటీవీ తదితర ఛానల్స్ లో మేమేదో చేసినట్టుగా, మాట్లాడినట్టుగా భ్రమింప చేసేలా కొన్ని ఫేక్ వీడియోలు తయారుచేసి సోషల్ మీడియాలో వదిలారు. ఇంతకుమించి ఈ వైసీపీ ప్రభుత్వం, ఈ జగన్ ఇంకేం చేయగలరు? నీతి నిజాయితీ కలవ వాళ్లు ఇలాంటి చీప్ ట్రిక్స్ కు బెదరరు. ఐదేళ్ల నుంచి భరిస్తున్న ప్రజలకు ఒకటే విన్నవిస్తున్నా, ఒక్క వారం రోజులు ఆగండి ఈ అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడదాం. మీ బిడ్డల భవిష్యత్తు రాజధాని నిర్మాణం అనంతరం ఉద్యోగాల కల్పనా బాధ్యతలు మేము తీసుకుంటాం. వైసీపీ నుంచి పోటీ చేస్తున్న కిలారు రోశయ్య ఇప్పటికే మూడు ముక్కలాటకు అంగీకారం తెలిపారు. అమరావతి ప్రాంతంలో నివసిస్తూ, రాజధానిగా అమరావతినే వద్దని, మూడు రాజధానులే కావాలని రోశయ్య మాట్లాడుతుండటం చోద్యంగా ఉంది. అలాగే రైతులకు మూడు పంటలకు సరిపడా సాగునీరు అందించేలా కృషి చేస్తాం. రైతులకు ఉపయోగపడేలా ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయాలి. ఒకటే చెప్పదలుచుకున్నా, కర్మ కాలి మళ్లీ జగన్ రావడం అంటూ జరిగితే పెట్రోల్ ధరలు రూ. 125 రూపాయలు, మద్యం ధరలు రూ. 200, నిత్యావసర సరుకుల ధరలు రూ.5 వేలు దాటిపోతాయి బ్రదర్! సమస్య మన వరకు రాలేదు కదా అని కూర్చుంటే, కూర్చున్న చాప కిందకే సమస్యలు తెచ్చి పెడతారు జాగ్రత్త! నష్టపోవద్దండి - బూర్ల రామాంజనేయులు. ఆ జగన్ 123 సార్లు బటన్ నొక్కారట! మరి రూ. 200ల కరెంట్ బిల్ రూ. 2 వేలు అయింది, రూ. 60 రూపాయల లిక్కర్ బాటిల్ రూ.200కు అయింది. మరి దీనికి ఎవరు బటన్ నొక్కారు జగన్? మా ప్రజలు కూడా రెండుసార్లు బటన్ నొక్కితే చాలు జగన్ కనపడకుండా వెళ్ళిపోతావు. ఇంత అరాచక పాలన చేస్తున్న జగన్కు ఓటు వేసి నష్టపోవద్దండి. అని ఓటర్లను కోరారు.

# రాజధానిలో కాంగ్రెస్ ప్రచారం

తుళ్లూరు మేజర్ న్యూస్ : సిపిఎం,సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంచాల సుశీల్ రాజా శనివారం రాజధాని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పించడంతో పాటు విభజన హామీలఅమలు,పోలవరం,రాజధాని అమరావతి నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని సుశీల్ రాజాచెప్పారు.పారిశ్రామికాభివృద్ధి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకువీలుకలుగుతుందన్నారు.వెంకటపాలెం లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మందడం,వెలగపూడి, మల్కాపురం గ్రామాల్లో ప్రచారం జరిపారు.కార్యక్రమంలో సిపిఎం,సిపిఐ నాయకులు చింతల భాస్కరరావు,గుర్రం కొండ సత్యానందం,గుంటుపల్లి వేంకటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు మెండెం కోటేశ్వరరావు, కంచర్ల గాంధీ, కొల్లి బాబు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేస్తాం



పెదకాకాని మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర రావు పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాల నరేంద్ర కుమార్ల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన పెదకాకాని మండలం వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు నంబూరు వీర రాఘవులు ఎంపీటీసీ -5 వల్లభపురపు విజయ్ కుమార్ (బుజ్జి ) పమిడిపాములు రాజు బుల్లా ఆనంద్ పేర్కొన్నారు వీరందరూ శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గెలుపుకు శక్తి వంచన లేకుండా పనిచేసి భారీ మెజార్టీతో గెలిచే విధంగా తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు.

# దళితులపై జగన్ ది కపట ప్రేమ




మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మాదిగల గెలుపే చంద్రబాబు గెలుపని, మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్‌ను భారీ మెజార్టీతో గెలించుకోవాలన బాధ్యత మాదిగలపై ఉందని మాదిగ సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు, ఎపి ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి అమరావతి ప్రెస్ క్లబ్‌లో మాదిగ సంఘాల జెఏసి నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తానని అధికారంలోకి వచ్చి, 5 ఏళ్లు ఎస్సీ వర్గీకరణ ఊసే ఎత్తని వ్యక్తి దళిత ద్రోహి జగన్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 మాదిగ సంఘాలు కలిసి ఒక వేదికగా రానున్న ఎన్నికలలో జగన్ ను ఓడించటమే లక్ష్యంగా పర్యటిస్తున్నామని, పని చేస్తున్నామని తెలిపారు. మాదిగలకు సామాజిక న్యాయం చేస్తుంది టిడిపి పార్టీనే అన్నారు. టిడిపి సామాజిక న్యాయం పాటిస్తూ మాదిగలకు 15 ఎమ్మెల్యే టిక్కెట్లు, 1 ఎంపి టిక్కెట్ కేటాయించటం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణే కాదు ఉమ్మడి ఎస్సీ ఎస్టీ సబ్ నిధులను నవరత్నాల పేరుతో పక్కదారి పట్టించి ఎస్సీ సంక్షేమాని పూర్తిగా నిర్వీర్యం చేశారని, 27 దళిత పథకాలను రద్దు చేసిన చరిత్ర దళిత ద్రోహి జగన్ ది అన్నారు. రాజ్యాంగం కల్పించిన దళిత హక్కులను జగన్ పాలనలో కాలరాశారని అన్నారు. మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్లు చైర్మన్లను పెట్టి, ఒక రూపాయి కూడ నిధులు కేటాయించకుండా దళితులకు అన్యాయం చేశారు. దళితులపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టిన జగన్ ప్రభుత్వం దళితులపై దాడి చేసిన వారికి అండగా నిలిచారని ఆరోపించారు. ఇప్పటికే ఉపాది లేక అల్లాడుతున్న దళితులు జగన్ మళ్లీ గెలిస్తే పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు దాపురిస్తాయని హెచ్చరించారు. ఆరాచక పాలన చేసిన జగన్ ను ఓడించటమే లక్ష్యంగా దళితులు పనిచేయాలన్నారు. అనుభవం కలిగిన చంద్రబాబును గెలిపించుకోవాలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కూటమి అధికారంలోకి వస్తే దళితులకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. దళిత వ్యతిరేకి జగన్ ను గద్దె దింపటమే లక్ష్యం దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో దళిత వ్యతిరేకి జగన్ ను గద్దె దింపటమే లక్ష్యంగా పనిచేయాలని దళితులకు పిలుపునిచ్చారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విదేశి విద్య పథకంకు అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకున్నారని, అంబేద్కర్ పేరు తొలగిస్తే దళితులకు మండదా అన్నారు. దళిత నియోజకవర్గమైన రాజధాని అమరావతిలో మూడు రాజధానుల ఉద్యమం పేరుతో దళితులతోనే ఉద్యమం చేయించిన జగన్ దళితులను ఎలా మోసగించారో అర్ధం చేసుకోవాలన్నారు. దళిత సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ కట్టెపోగు ఉదయ్ బాస్కర్ మాట్లాడుతూ రాజధాని అమరావతి ప్రాంతం అభివృద్ధి చేందాలంటే మంగళగిరిలో నారా లోకేష్ ను గెలుపించుకోవాలన్నారు. సమావేశంలో నవ్య మాదిగ చర్మకార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేజేండ్ల సుబ్బారావు, బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు వనం నాగేశ్వరరావు, ఎస్సీ కమిషన్ మాజీ అధ్యక్షులు కట్టెపోగు బసవయ్య, ఎపి ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చేట్టేం సుజనరావు, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి ప్రభుదాసు పాల్గొన్నారు.

# వైసీపీలో దళితులకు స్థానం లేదు




పెదకాకాని మేజర్ న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో దళితులకు స్థానం లేదని అవమానాలు తప్ప గౌరవం అనేది లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెదకాకాని మండల అధ్యక్షులు నంబూరు వీరరాఘవులు పేర్కొన్నారు మండల కేంద్రమైన పెదకాకానిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీలో దళితులకు జరుగుతున్న అవమానాలు వారిపై జరుగుతున్న దాడులు భరించలేక ఎన్డీఏ కూటమి దళితులకు ఇస్తున్న సముచిత గౌరవాన్ని చూసి చంద్రబాబు నాయుడు ఉమ్మడి మేనిఫెస్టో పట్ల ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గర నుండి దళితులపై దాడులు అధికమయ్యాయని దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్న వైసీపీకి త్వరలో జరగనున్న సార్వత్రి ఎన్నికల్లో దళితులు గుణపాఠం చెబుతారని అన్నారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత గతంలో దళితుల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు రద్దుచేసి దళితులను తీవ్రంగా అవమానించారని పేర్కొన్నారు తిరిగి ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే దళితులకు సముచిత స్థానం కల్పించి న్యాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు

# యువత చంద్రబాబు తోనే - ఐటీడీపీ నేత చందు

తుళ్లూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో విద్యావంతులు మేధావులు యువకులు, చంద్రబాబు వైపే ఉన్నారని ఐటీడీపీ నేత రాజధాని ప్రాంత తెలుగు నాయకులు నెలకుదుటి చందు అన్నారు శుక్రవారం తాడికొండ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ప్రచార కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున తెలుగు యువత నాయకులు ర్యాలీ లో పాల్గొన్నారు చందు ఆధ్వర్యంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జై చంద్రబాబు జై లోకేష్ జై పెమ్మసాని జై శ్రావణ్ అంటూ నినాదాలు చేశారు రానున్న ఎన్నికలలో యువత అంతా చంద్రబాబుకు ఓటు వేస్తారని అభివృద్ధి ధ్యేయంగా తొలి ఓటు వేసే యువ ఓటర్లు చంద్రబాబు వైపు ఉన్నారని అన్నారు తప్పకుండా తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు



## ప్రజా సేవా సమితి పార్టీని ఆదరించాలి: ఖాజావలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే ప్రజా సేవా సమితి పార్టీని ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆ పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి ఖాజావలి కోరారు.. శుక్రవారం కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను పొందుపరిచిన నామినేషన్ అఫిడ్ విట్లో తనకు చెందిన ఆస్తులు.. తనపై ఉన్న కేసు గురించి ప్రస్తావించినట్లు తెలియజేశారు.. జిల్లాలో ఎంతో మంది పార్లమెంటు సభ్యులు గెలిచి నా... గుంటూరులో నెలకొన్న సమస్యలపై వారికి అవగాహన లేదని పేర్కొన్నారు. దయచేసి ప్రజలందరూ తన అభ్యర్థిత్వాన్ని బలపరిచే ఆపిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు భాష, ఖాదర్, రియాజ్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు ప్రజలే మా నమ్మకం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఈసారి మా బలం బలగం పల్నాడు ప్రజలేనని, వారి సంపూర్ణ మద్దతు మాపైనే ఉందని, ఇదే మా నమ్మకం అని.. ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. అతి పెద్ద గ్రామం నాదెండ్ల మండలంలోని, గణపవరం గ్రామంలోఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజల అడుగడుగునా నీరాజనాల పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లలో సారా ఈ అమ్మటంపై పెట్టిన దృష్టి 10 శాతమైన సాగునీరు తేవటం పై పెట్టలేదని విమర్శించారు. పల్నాడుకి సారాయి తేవాలో, సాగునీరు తేవాలో.. పల్నాడు ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే గోదావరి జలాలను పల్నాడులోని సాగర్ కుడి కాలువ తెచ్చే ప్రాజెక్టును పూర్తి చేస్తామని, ప్రతి ఇంటికి తాగు నీరు, ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. అలాగే రాష్ట్రంలో టన్నుల కొద్ది గంజాయి దొరికిందే గాని, పదుల సంఖ్యలో ఉద్యోగాలు కూడా రాలేదని విమర్శించారు. చంద్రబాబు హయాంలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేసి, పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాన్ని మెరుగుపరుస్తామన్నారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పించాలని టిడిపి నిర్ణయించిందని వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే మా లక్ష్యమని అన్నారు. తెదేపా మేనిఫెస్టో చూస్తే.. అన్ని వర్గాల్లో వెలుగులు నింపేలా ఉందనిఅన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు లబ్ధి చేకూరుస్తామన్నారు. ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు తోడుగా తెదేపా నిలుస్తుందని, ఎటువంటి అపోహలు నమ్మవద్దని..నాలుగు శాతం రిజర్వేషన్ మీద, ఎన్ఆర్సి పై న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా 50 షాదీకాణాలు ఎంపీ నిధులతో నిర్మించబోతున్నామని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ విజయంతో చిలకలూరిపేట నియోజకవర్గాన్ని నిలబెట్టాలని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గాన్ని విజయాన్ని నిర్ణయించేది గణపవరం గ్రామం అని అన్నారు. ఈ ఐదేళ్లలో ఛిద్రమయింది సామాన్యులే : ప్రతిపాటి గడిచిన ఐదేళ్ల కాలంలో ఛిద్రం అయింది సామాన్యుడి బతుకులేనని పత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. బటన్ ఒకవైపు నుంచి నొక్కుతూ..మరోవైపు నుంచి డబ్బులు లాగేసుకున్నాడని.. ఈ జగన్ మోసపు రెడ్డిని గద్దెదించాలని అన్నారు

## మందకృష్ణ మాదిగ మోసపూరిత మాటలను ఆంధ్ర మాదిగలు నమ్మొద్దు



గుంటూరు ,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి కి మద్ద తుగా మాదిగ మహాసేన ఆధ్వర్యంలో శుక్రవారం వినకొండ నియోజకవర్గంలో మాదిగ మహాసేన అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్ కుమార్ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కార్యాలయంలో మద్దతు తెలుపుతూసమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్.మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయినాక మాదిగలు అన్ని రంగాలలో అభివృద్ధిలోకి వచ్చారు గతంలో ఏదైనా సంక్షేమ పథకాలు కావాలంటే లోకల్ లో ఉన్న ఆసాముల కాళ్ల వద్ద కూర్చొని ప్రభుత్వం గౌరవ సంక్షేమ పథకాలు కావాలని అడిగేవాళ్లు వాళ్లు మా పార్టీకి పనిచేసిన వాళ్లకు ఇస్తామని చెప్పి బయటకు పంపించేవారు జగన్మోహన్ రెడ్డి గారు సీఎం అయిన తర్వాత పార్టీలకు అతీతంగా వాలంటీర్ విధానంతో ఒక మాదిగ వాడు కాళ్ళ మీద కాలు వేసుకొని ఇంటి వద్ద కూర్చుంటే అలాంటిది జగన్మో హన్ రెడ్డి గారు వచ్చిన తర్వాత స్వయంగా వాలం టీర్లు వచ్చి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారు ఇప్పుడు ప్రతి మాదిగవాడు తలెత్తుకునేలా చేసిన జగన్మోహన్ రెడ్డి గారిని మరల సీఎం గా గెలిపించుకుంటామని మాదిగ మహాసేన అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గారు స్పష్టం చేశారు ఇటువంటి గొప్ప నాయకుడైన జగన్మోహన్ రెడ్డి గారిని అసభ్యకరమైన మాటలు మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని 30ఏళ్లగా నువ్వు పోరాటం చేస్తా ఉన్నావ్ నీవల్ల మాదిగలకు ఎటువంటి ఉపయోగం లేదు. నువ్వు తెలంగాణ వాడివి నీ రాజకీయాలు తెలంగాణలో చూసుకో అని హెచ్చరించారు జగన్మోహన్ రెడ్డి గారు సిఎం అయినాక మాదిగలు అంత సంతోషంగా ఉన్నారు నువ్వు నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిది అని మం దకృష్ణ మాదిగను ప్రేమ్ కుమార్ గారు సూటిగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాది మహాసేన నాయకులు గుద్దేటి జోషి,కిన్నెర కళ్యాణ్ 27 వార్డు కౌన్సిలర్, వలపర్ల సందీప్ 27 వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, పి జోయల్, గుంటూరు జిల్లా అధ్యక్షులు కూచిపూడి గోపి, చిలకా రమేష్, దుప్పలపూడి ఎలమంద ,తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు చీకటి పాలన ప్రజలకు ఇంకా గుర్తే



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చంద్రబాబునాయుడు చీకటి పరిపాలన ఇప్పటికీ ప్రజలకు గుర్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. స్థానిక శ్యామలానగర్‌లోని మంత్రి విడదల రజిని నివాసంలో శుక్రవారం 800 మందికిపైగా టీడీపీ, జనసేన, బీజేపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ వృద్ధులంటే చంద్రబాబునాయుడికి ఇష్టం ఉండదని చెప్పారు. వారికి పింఛన్ల విషయంలో మొదటి నుంచి మోసం చేస్తూ వచ్చిన చరిత్ర ఆయనదని దుయ్యబట్టారు. ఇప్పుడు కూడా ఎన్నికల సమయంలో వారి కక్ష తీర్చుకుంటున్నారని దుమ్మెత్తిపోశారు. వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ కాకుండా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేసి అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. ఇప్పుడు వృద్ధులు బ్యాంకులకు వెళ్లి పింఛన్లు తీసుకోవాల్సి వస్తోందన్నారు. బ్యాంకు ఖాతాలు లేనివారికి అసలు పింఛన్లే రాని పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బ్యాంకుల వద్ద పింఛన్ డబ్బులు కోసం పడిగాపులు కాస్తూ నేలరాలున్న వృద్ధుల జీవితాలకు ఎవరు సమాధానం చెబుతారని TV ప్రశ్నించారు. వృద్ధుల మరణాలకు చంద్రబాబునాయుడే బాధ్యత వహించాలన్నారు. ఆయన అధికారంలోకి వస్తే మొత్తం సచివాలయ వ్యవస్థనే తీసేసే కుట్రలో ఇది భాగమని పేర్కొ న్నారు. టీడీపీ పొరపాటున అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థ పోతుందని చెప్పారు. ఈ విషయం ప్రజలకు కూడా తెలుసనని సుపరిపాలన అందిస్తున్న జగనన్నను మళ్లీ గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు చీకటి పాలన మళ్లీ రాకూడదనే వేలాదిగా అన్ని నియోజకవర్గాల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారని తెలిపారు. గుంటూరు పశ్చిమలో వార్ వన్ సైడేనని చెప్పారు. దుంపా కరుణశ్రీ ఆధ్వర్యంలో బీజేపీ గుంటూరు పార్లమెంటు మాజీ అధ్యక్షురాలు దుంపా కరుణశ్రీ ఆధ్వర్యంలో 100 మంది బీజేపీ, జనసేన కార్యక ర్తలు వైఎస్సార్ కాంగ్రెస్పార్టీలో చేరారు. బీజేఎంఎం మాజీ జనరల్ సెక్రటరీ కె.దేవి, బిజెఎంఎం మాజీ కోశాధికారి కె.రామశేషమ్మ, బీజేపీ సీనియర్ నాయకులు ఎం.సరస్వతి, విజయలక్ష్మి, మంగమ్మ, కళ్యాణి, యువమోర్చా గుంటూరు నగర మాజీ ఉపాధ్యక్షుడు డి.గౌతమ్, జనసేన కార్యకర్తలు నవీన్. సూర్య. వెంకీ. గణేష్, బీజేపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మూడో మండల ఉపాధ్య క్షుడు రంగయ్య తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 18వ డివిజన్ నుంచి 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ ఆధ్వర్యంలో అడపా బజారు, ఆర్.అగ్రహారం ప్రాంతాలకు చెందిన 25 మంది యువకులు జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరంతా మంత్రి నివాసానికి చేరుకుని పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో ఇర్రి వెంకట స్వరూప్‌కుమార్, కన్నా శేషు, గండు నాగు, సాయి కుమార్, కల్యాణం శ్రీకాంత్, నాని, వెంకటేష్ చౌదరి, షేక్ సైఫ్, శేఖర్ రెడ్డి, వెంకటేష్, మాణికం, అఖిల్ కృష్ణ, శ్రీనివాస్, కొండపల్లి మోహన్, వంశీ, శరత్, పసుపులేటి శ్రీనివాసరావు, ఆదినారాయణ తదితరులు ఉన్నారు. 29వ డివిజన్ నుంచి 18వ డివిజన్ కార్పొరేటర్ రోషన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి టీడీపీ నుంచి చేరికలు జరిగాయి. ఆ పార్టీ సీనియర్ నాయకులు షేక్ జానీ, యలవర్తి శ్రీనివాస్, యూపర్తి కిషోర్, కె.నాటరాజ్ తదితరులు పార్టీలో చేరారు. గులాం రసూల్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, ఆ పార్టీ నరసరావుపేట అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడు గులాం రసూల్ ఆధ్వర్యంలో జనసేన నుంచి ఏకంగా 500 మంది కిపైగా వైసీపీలో చేరారు. రెల్లీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యం, జనసేన పార్టీ రెల్లీస్ విభాగం గుంటూరు నగర మహిళా అధ్యక్షురాలు సరస్వతి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సరస్వతి ఆధ్వర్యంలో ఏకంగా 500 మందికి పైగా జనసేన కార్యకర్తలు వైసీపీలో చేరారు. కాంగ్రెస్‌పార్టీ నుంచి పార్టీ నాయకుడు గులాం రసూల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మొహమ్మద్ అలీ తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలీ ఆధ్వర్యంలో 50 మంది వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్పొరేటర్ గోపివాసు ఆధ్వర్యంలో 33వ డివిజన్ కార్పొరేటర్ గోపివాసు ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులోని పలు ప్రాంతాల నుంచి 200 మందికిపైగా యువత జనసేన నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో పలు డివిజన్ల నుంచి కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి శ్రావణ్ కుమార్ గెలిపించండి



తాడికొండ మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే రాష్ట్రం అప్పుల పాలవుతుందని అందుకే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ హెచ్చరించారు తాడికొండ నియోజక వర్గం పేరిచర్ల ఆరవ మైలు కాలనీ కొత్త కాలనీ తెల్ల క్వారీ ల లో శుక్రవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు జగన్మోహన్ రెడ్డికి బడుగు బలహీన వర్గాలు అంటే చిన్నచూపు ఉందని విమర్శించారు పేరుకు పదవులు ఇచ్చి వారిని వాడుకోవడం తప్ప వారికి ఎటువంటి అధికారాలు ఇవ్వడని తెలిపారు అందుకు తన భార్య క్రిస్టినా పదవి ఉదాహరణగా చెప్పారు ఏపీని సంక్షేమం అభివృద్ధి బాటలో నడిపించాలంటే నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని తెలిపారు తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఇప్పుడు మనం చేస్తున్నది యుద్ధం అని ఆయన తెలిపారు ప్రజా సంక్షేమమే ముఖ్యంగా చంద్రబాబు నాయుడు పరిపాలిస్తారని తెలిపారు ఆయన విడుదల చేసిన మ్యానిఫెస్టో ఎంతో బాగుందని చెప్పారు జనసేన బిజెపి తెలుగుదేశం నాయకులు కలిసికట్టుగా పనిచేసే ఆయా పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కో రారు సమావేశంలో తెలుగుదేశం నాయకులు తాడిశెట్టి మురళి గద్దం రాంబాబు పాములపాటి శివన్నారాయణ పాములపాటి శ్రీనివాసరావు కొమ్మినేని పున్నారావు శ్రీనివాసరావు మానుకొండ బ్రహ్మం బీ లక్ష్మయ్య బి వీరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్.ఎం.పి సమావేశంలో గోపిరెడ్డి



నరసరావుపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని శ్రీరస్తు కన్వర్షన్ కళ్యాణ మండపంలో జరిగిన ఆర్‌ఎంపి అసోసియేషన్ ఆత్మీయత సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పాల్గొన్నారు. నరసరావుపేట ఆర్.ఎం.పి అసోసియేషన్ ట్రెజరర్ ఇండ్ల రమేష్ బాబు ఎమ్మెల్యే గోపిరెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి. ప్రతి ఒక్కరికి తోడు నీడలా వెన్నంటే ఉండే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని గెలిపించడం కోసం మన వంతు సహాయ సహకారాలు అందించాలని వివరించారు. ఈసారి గోపిరెడ్డి గెలిపించుకొని వరుసగా మూడోసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చూడాల్సిన బాధ్యత మనపై ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నాసరయ్య, జోగేశ్వర బాబు నరసరావుపేట పట్టణ, మండల గ్రామాల, రొంపిచర్ల మండల గ్రామాల ఆర్‌ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలో చేరిక



గురజాల, మేజర్‌న్యూస్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు శుక్రవారం వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ గురజాల నియోజకవర్గ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సీనియర్ న్యాయవాది కత్తి చలమరాజు, 19వ వార్డు కౌన్సిలర్ కత్తి రవి, కుక్కమూడి ఏసురత్నం, కత్తి దానం, అట్లూరి చిన్ని, ప్రవీణ్, పులుగుజ్జు రవికుమార్, బంక కోటేశ్వరరావు ఉన్నారు.

# సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి





కారంపూడి, మేజర్‌న్యూస్

సంక్షేమ ఫలాలను ప్రతి పేదవాడికి అందజేసిన ఘనత వైఎస్ఆర్సీపీ పార్టీకి దక్కుతుందని మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి తల్లి రాములమ్మ, సోదరి నాగమణి అన్నారు. శనివారం మాచర్ల నియోజకవర్గ పరిధిలోని కారంపూడి మండలం చింతపల్లి గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి నియోజకవర్గన్ని అభివృద్ధి పద్ధంలో నడిపించిన వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ని ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. అలాగే నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఓటర్లు మరలా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వాదిస్తే ప్రతిఒక్క పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతాయని ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరలా ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని వారు కోరారు. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా కొడుకు గెలుపు కోసం తల్లి అన్న గెలుపు కోసం చెల్లి ప్రచారం నిర్వహిస్తుండటంతో గ్రామ ప్రజల నుండి వారికీ మంచి ఆదరణ లభిస్తుంది. ఈ కార్యక్రమంలో చింతపల్లి వైసీపీ నాయకులు పంగులూరి. రామకృష్ణయ్య, ఎంపిపి బొమ్మిన. సావిత్రి అల్లయ్య, జడ్పీటీసీ షఫీ, దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమ్ము. చంద్రశేఖర్, యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, కారంపూడి మండల వైసీపీ ఎన్నికల ఇంచార్జి దొర్నాల. సాంబిరెడ్డి, మిరియాల వైసీపీ నాయకులు కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు కొంగర. సుబ్రహ్మణ్యం, పాతూరి. రామిరెడ్డి, ఎంపీటీసీ వేముల. లింగయ్య, సచివాలయ కన్వినర్ అల్లు. వెంకటేశ్వరరెడ్డి, చింతపల్లి వైసీపీ నాయకులు ఉన్నం. నాగేశ్వరరావు, సురే. చెంచారావు, సురే. శ్రీనివాసరావు, సురే. వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ టీ. అచ్చుతరావు, అమరయ్య, మోషే, ఉన్నం. మల్లయ్య, పేరుపోగు. రత్నం, పాలేపోగు. దాసు, మైనారిటీ నాయకులు మీరా, సోషల్ మీడియా కన్వినర్ జక్కిరెడ్డి. నాగిరెడ్డి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి జీవీ ని భారీ మెజారిటీతో గెలిపించండి

నూజెండ్ల మేజర్‌న్యూస్

బీజేపీ –టీడీపీ –జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి గా పోటీ చేస్తున్న జీవీ ఆంజనేయులును భారీ మెజా రిటీ తో గెలిపించాలని బీజేపీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జీవీ ఆంజనేయులుకు మద్దతుగా నూజెండ్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పగడాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కర పత్రాలను పంచుతూ ప్రజలను అభ్యర్థించారు. మం డలంలోని అయినవోలు, చింతలచెరువు, మృ త్యుం జయపురం, భూమయాపాలెం పలు గ్రామాల్లో ఇం టింటికి తిరిగి కూటమి అభ్యర్థులు ఎంపీ లావు శ్రీకృ ష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజ నేయు లును అత్యధిక మెజార్టీతో గెలిపించుకో వాలని అన్నారు. కేంద్రంలో





నూ, రాష్ట్రము లోను ఏన్డిఏ కూటమి అధికారంలోకి వస్తే డబుల్ ఇంజన్ సార్కర్ లో అభివృద్ధి పరుగులు పెడుతుందని, ప్రజల జీవి తాలు బాగుపడతాయని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం డ్లూరి వీర య్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు గట్టుపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యుడు యా దాల అనిల్ కుమార్, జిల్లా యువమోర్చా ఉపా ధ్యక్షుడు జడ్డా లక్ష్మీనారాయణ, ఈపూరు మండలా ధ్యక్షుడు వేమా ఏడుకొండలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాభై సంవత్సరాలు దాటి అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీలకు 4 వేల పెన్షన్: జీవి,మక్కెన

వినుకొండ, మేజర్‌న్యూస్

కూటమి ప్రభుత్వం రాగానే అర్హులైన ప్రతిఒక్కరికి 50ఏళ్లకే నెలకు 4వేల చొప్పున ఇంటికే పింఛను అందిస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులుఅన్నారు.వినుకొండ మండలం,న్యూజండ్ల మండలం లోని అనేక గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్ తో కలిసి ఎన్నికల సందర్భంగా విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవి మాట్టాడుతూ ఒక వైపు చంద్రబాబు ఇచ్చిన హామీలు, మరొకవైపు యువతకు పవన్‌కల్యాణ్ ఇచ్చిన భరోసాలే తమ ని విజయ తీరాలకు చేర్చబోతున్నాయన్నారు.జూన్ 4 ఫలితాల తర్వాత కనీసం 150 నుంచి 160 సీట్లతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు.కూటమి ప్రభుత్వం రాగానే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు 50 ఏళ్లకే పింఛను విధానం వల్ల అదనంగా రాష్ట్రవ్యాప్తంగా 50లక్షల మందికి పింఛన్లు ఇవ్వబోతున్నామన్నారు.చంద్రబాబు,పవన్ నేతృత్వంలో యువతకు 20 లక్షలమందికి ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు.అలాగే జూలై 1 నుంచి రాష్ట్రంలో మహిళలు అందరికీ ఉచిత బస్సు ప్రయాణం అందిస్తామని,కేవలం ఆధార్ కార్డు చూపించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. తల్లికి వందనం,నెలనెల మహిళలకు ఇచ్చే 1500లను ఇంట్లో





ఎంతమంది ఉంటే అంతమందికీ ఇస్తామన్నారు. వినుకొండ నియోజవర్గానికి,పల్నాడు జిల్లాకు 2014 నుంచి 2019 మధ్య తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఇకనైనా పూర్తి కావాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారాయన.నకరికల్లు వద్ద గోదావరి నీళ్లు ఎత్తిపోసేందుకు 6వేల కోట్లతో పనులు ప్రారంభిస్తే ఆపేసిన దుర్మార్గపు ప్రభుత్వం జగన్‌దన్నారు.ఆపథకం పూర్తయి ఉంటే మూడు ఏళ్ల క్రితమే జూన్ నెల నుంచి గోదావరి నీళ్లతో పంటలు పండించుకునే వారమని,గుండ్లకమ్మకు కూడా గోదావరి నీళ్లు వచ్చేవన్నారు.పల్నాడు జిల్లాకు గోదావరి నీళ్లు రాకుండా అడ్డుకున్న ఆ పాపం జగన్ రెడ్డి దే అన్నారు.అంతేకాక బొల్లాపల్లిలో చెరువు నింపడానికి కోట్లు ఇస్తామని చెప్పి రూపాయి కూడా ఇవ్వని వ్యక్తి జగన్ అని ఎద్దేవా చేశారు.ఇక ఎమ్మెల్యే బొల్లా విషయానికి వస్తే ఫోటోలకు ఫోజులు ఇవ్వడం,ఇతరులు చేసిన పనిని తాను చేసినట్లు చెప్పుకోవడం, కబ్జాలకు తప్ప ఎందు కూ పనికిరాని వ్యక్తి అన్నారు.తంగిరాల డామ్ కడతానన్నాడు కట్టించాడా, గుండ్లకమ్మపై చెక్ డామ్‌లు అయినా కట్టించాడా అని ప్రశ్నించారు.ఎక్కడికి వెళ్లినా వరికపూడిశెల ప్రాజెక్టు కడతా,పది కాలేజీలు తెస్తా,పది పరిశ్రమలు తెస్తా అని ప్రగల్భాలు పలికిన వాటిల్లో ఒక్కటైనా చేశాడా అని నిలదీశారు.చివరకు జే బ్రాండ్ మద్యానికి తోడు బీ టాక్స్,బెల్ట్ షాపుల వద్ద కమీషన్ల వసూళ్లతో పేదల ఇళ్లు,ఒళ్లు గుల్లగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జే బ్రాండ్ మద్యం దెబ్బకు లివర్లు,కిడ్నీలు చెడిపోయి, హార్ట్ ఎటాక్‌ల వల్ల వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారని,33 లక్షల మంది ఆస్పత్రుల పాలయ్యారని అన్నారు.ఆరు నెలల్లో జీవీ అంటే ఏమిటో చూపిస్తానని,చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన దగ్గర్నుంచి 6 నెలల్లో రామలింగేశ్వర స్వామి ఘాట్‌రోడ్ పూర్తి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రతి ఇంట్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేయాలని,నర్సరావుపేట ఎంపీ స్థానం నుంచి లావు శ్రీకృష్ణదేవరాయల్ని కనీసం 2లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలిపించాలని కోరారు.ఇల్లు లేని వారికి ఇల్లు,స్థలం లేని వారికి మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేయిస్తామని తెలిపారు.అనంతరం మాట్లాడిన మాజీ ఎమ్మె ల్యే మక్కెన మల్లికార్జున రావు ఎన్టీఆర్ పెట్టిన పథకాలు, చంద్రబాబు,రాజశేఖర్ రెడ్డి, జగన్ రెడ్డి పరంపరగా కొనసాగుతునే వచ్చాయని, కొనసాగుతునే ఉంటాయని భరోసా ఇచ్చారు.జగన్ కంటే ఎక్కువగా చంద్రబాబు పాలనలో సంక్షేమం అందించబోతున్నారని అన్నారు.పథకాలు పోతాయని వైకాపా వాళ్లు చేసే దుష్ప్రచారం నమ్మవద్దని,అన్ని సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. అంతేకాక రాజధాని నిర్మాణం పూర్తయితే చదువుకున్న యువతకు ఇక్కడే ఉపాధి,ఉద్యోగాలు లభిస్తాయన్నారు.అమరావతి, నదుల అనుసంధానాన్ని ఎంతో ముందు చూపుతో ఆలోచించి చంద్రబాబు మొదలు పెట్టారన్నారని,ఎవరు ఎక్కడున్నా గౌరవం కోరుకుంటారని,దురదృష్టవశాత్తు వైకాపాలో అదే లోపించిందన్నారు,జీవీ ఆంజనేయులు,మక్కెన ఇంటికి వెళితే ఆప్యాయతతో కూడిన పలకరింపులు ఉంటే ఎమ్మెల్యే బొల్లా హయాంలో ప్రజలకు మిగిలింది బూతులు,చీత్కారాలే అన్నారు మక్కెన. ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయుల్ని, ఎంపీగా లావు శ్రీకృష్ణ దేవరాయల్ని గెలిపించుకుంటే వినుకొండ,పల్నాడు ప్రాంత సమస్యలు మొత్తం తీరతాయని అన్నారు.

## ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అభివృద్ధికి సహకరించండి



వినుకొండ మేజర్ న్యూస్
నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం కొత్తలూరు గ్రామం లో ఎన్నికల ప్రచారం బొల్లా బ్రహ్మనాయుడు నిర్వహించారు.ప్రచారం లో భాగంగా గ్రామాలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ,ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూసిఓట్లు వేయాలని కోరారు. వారితో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెన్స్ శిక్షణ తరగతులు ప్రారంభం



వినుకొండ, మేజర్‌న్యూస్
డాక్టర్ లక్ష్మయ్య ఐఐటి మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ భ్రమరా టౌన్షిప్ జెన్సిటిలో శుక్రవారం సైన్స్ శిక్షణా తరగతులను స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు శరీరంలో నీటి శాతం తెలిపే విధానం, సర్క్యూట్స్ అండ్ సౌండ్స్ గురించి విద్యార్థులు ప్రయోగాలు చేచారు. ఈ సందర్భంగా డాక్టర్ పి వి లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రయోగాల ద్వారా అభ్య సించడం వారికి విద్యపై ఆసక్తి పెరిగి మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు. వారం రోజులు పాటు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని 9- 10 తరగతి పాస్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ రవి డాక్టర్ పంకజ్ విశ్రాంత ఉపాధ్యాయులు B రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ఎన్డీఏ కూటమి అండ



మాచర్ల, మేజర్‌న్యూస్
ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే పాడి రైతులకు అండగా ఉంటుందని ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని టీడీపీ కార్యాల యంలో మాచర్ల మండల పరిధిలోని 10 బీసీ కుటుంబాలు వెల్దుర్తి మండల పరిధిలోని శ్రీరాంపురం తండాకు చెందిన 15 ఎస్సీ కుటుంబాలు, రెంటచింతల మండల పరిధిలోని తుమృకోట గ్రామానికి చెందిన పది బీసీ కుటుంబాలు, పాల్వాయి గేటుకు చెందిన 8 బీసీ కుటుంబాలు బ్రహ్మారెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టిడిపి కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పాడి రంగానికి చెందిన గోపాల మిత్రులను పునర్ నియామక చర్యలు తీసుకుంటామ న్నారు.పశువుల కొనుగోలు,దాణా, పశువుల మందులు కొనుగోలుపై సబ్సిడీ కల్పిస్తామన్నారు. పాడి పశువులకు ఇన్సూరెన్స్, గోకులాల ఏర్పాటు,మేత కోసం బంజరు భూములు కేటాయించే విధంగా తమ మేనిఫెస్టోలో రూపకల్పన చేసినట్లు ఆయన వివరించారు. సామాజిక పెన్షన్లు సైతం 4000 పెంచి వారి వారి ఇంటి వద్దనే అందజేస్తామని హామీ ఇచ్చారు.

# వైసీపీ ఇంటింటి ప్రచారం



వినుకొండ, మేజర్‌న్యూస్
మండలం లోని ఉమ్మడివరం పంచాయతీ పరిధిలోని చట్టుపల్లి గ్రామం నందు ఎమ్మెల్యే బొల్లా బ్రాహ్మనాయుడు కుటుంబసభ్యులు గంగాదర్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని ప్రతి గడపకు వెళుతూ,ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అభివృద్ధి ని ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమాన్ని వివరిస్తూ,రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న బ్రహ్మనాయుడు గారిని గెలిపించాలని,మే 13 తేదిన జరగబోయే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అభివృద్ధి ని సహారించాలని కోరుతూ, ఎన్నికల ప్రచారంను నిర్వహించారు.వారితో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి సహకరించండి





నూజండ్ల, మేజర్‌న్యూస్
మండలంలోని పాతమృత్యుంజయపురం, కొత్త మృత్యుంజయపురం గ్రామాల నందు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని ప్రతి గడపకు వెళుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అభివృద్ధి ని ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమాన్ని వివరిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నబొల్లా బ్రహ్మనాయుడుని గెలిపించాలనిఅన్నారు. మే 13 తేదిన జరగబోయే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అభివృద్ధి ని సహారించాలని కోరుతూ ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అయిన మణికుమారి, గంగాధర్ వారితో పాటు మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏ ఐ వై ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం





వినుకొండల, మేజర్‌న్యూస్:
అఖిల భారత యువజన సమైక్య AIYF ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక శివయ్య స్తూపం వద్ద AIYF అరుణ పథకాన్ని ఆవిష్కరించి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా AIYF నాయకులు దండిపోయిన వెంకట అజయ్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత యువజన సమైక్య (AIYF) 1959 మే 3న బొంబాయి నగరంలో ఆవిర్భవించి పురిట్లోనే ఈ దేశంలో 18 సంవత్సరాల నుండి నటువంటి యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని అలాగే దేశంలో విద్య వైద్యం ఉపాధి హక్కుల కోసం నేటికీ అలుపెరుగని పోరాటం చేస్తుందని, గతంలో వినుకొండ లో ఉన్నటువంటి ప్రభుత్వాసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా చేయటంలో AIYF ప్రథమ పాత్ర పోషించిందని, అలాగే పేద ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలపై పోరాటం చేస్తుందని, దేశంలో ఏ ప్రభుత్వ ఆఫీసులో చూసిన అవినీతి రంగంలో కూలిపోయి ఉన్నాయని AIYF అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతంగా పనిచేస్తుందని, దేశం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టినటువంటి సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల స్ఫూర్తితో చేగువేరా ఆశయాలతో పని చేస్తుందని యువతీ యువకులు చేరి AIYF ను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో AIYF నాయకులు బి దీపిక, పి అభిషేక్, ఆకాశ్, మహేష్, ఎనోష్, మస్తాన్, మల్లిఖార్జున, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రై సైకిల్ వితరణ కార్యక్రమం



వినుకొండ, మేజర్‌న్యూస్

గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో I.B.A చదువుతున్న విద్యార్థి ఎన్ ఆదిత్య కు ఎలక్ట్రికల్ సైకిలను జస్ట్ ఇవాంజికల్ సర్వీస్ వినుకొండ వారు ఆర్థిక సహకారంతో అందజేయడం శుక్రవారం అందజేయటం జరిగింది. ఈ ట్రై సైకిల్ ను ఈరోజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీని వాసరావు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సమక్షంలో అం దజేయడం జరిగింది ఈ సందర్భంగా జస్ట్ ఇవాంజికల్ సర్వీస్ వారికి కళా శాల ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు ధన్యవాదాలు నమస్కారాలు తెలియజేశారు దీనికి ప్రోత్సాహం అందించిన స్థానిక కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యా పకురాలైన శ్రీమతి కె సిరీన్ కవిత ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు

## స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు ప్రారంభం



వినుకొండ, మేజర్‌న్యూస్

స్థానిక సురేష్ మాల్ రోడ్డులో ఇండియన్ బ్యాంకు పైన సక్సెస్ ఎడ్యుకేషనల్ అకాడమీ వారు శుక్రవారం మూడవ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాది ముట్లూరి ఎలేష బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి తరగతులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్ ద్వారా విద్యార్థులు తమ కెరియర్లో కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకోవచ్చని మరియు డి ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మరియు గ్రామీణ విద్యార్థిని విద్యార్థులకు చక్కని సదా అవకాశం ఇంగ్లీష్ భాషలో పట్టులేని కారణంగా విద్యలో వెనుకబడుట పోటీ పరీక్షల్లో నెగ్గలేక డిగ్రీలు పీజీలు బీటెక్లు చదివిన అరకొర జీతం గల ఉద్యోగాలలో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నేటి విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇంగ్లీష్ బోధనలో 30 సంవత్సరాలకు పైగా విశేష అనుభవం గడించిన స్పోకెన్ ఇంగ్లీష్ మాస్టర్ ఆయన నేను బోధనలో అత్యంత తేలికైన పద్ధతిలో సులభై సైలు ఇంగ్లీష్ గ్రామర్ కమ్యూనికేషన్ స్కిల్స్ రాపిడ్ స్పీకింగ్ కోర్స్ లో శిక్షణ పొందండి అని ఇంగ్లీష్ భాష నేర్చుకోనుట ద్వారా బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్పోకెన్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు దేశంలోకి భారీ వలసలు



బొల్లాపల్లి, మేజర్‌న్యూస్

మండలం లోని లింగం గుంట తండా మరియు మర్రిపాలెం గ్రామాల నుండి వైసీపీ ని వీడి టీడీపీ లోకి దాదాపు 20 కుటుంబాలు చేరినా రు. వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీవీ ఆంజనేయులు మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికా ర్జున రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరిన అందరి కీ అభినందనలు తెలియజేశారు. వారికి ఎప్పటికీ పార్టీ అండగా ఉంటుం దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.







# కూటమిని గెలుపు రాష్ట్ర అభివృద్ధికి పిలుపు

నరసరావుపేట, మేజర్‌న్యూస్

రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఎన్డీఏ కూటమి నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా??చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహన కృష్ణ ఆధ్వర్యంలో క్లస్టర్ సమావేశం నిర్వహించారు. గతంలో రాష్ట్రం అభివృద్ధిలో దేశంతో పోటీ పడేది..జగన్ రెడ్డి వచ్చాక అభివృద్ధి పోయి అరాచకం వైపు దివాలా తీసాడన్నారు. విద్య,ఉద్యోగం,ఉపాధి,వ్యవసాయం,మహిళా సంక్షేమంలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడన్నారు. మళ్లీ రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త పని చేయాలని,మరో పది రోజులు కష్టబడితే రాష్ట్రం మళ్లీ గదిలోకి వస్తుందని డా??చదలవాడ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్,కపిలవాయి విజయ్ కుమార్,క్లస్టర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

# గోవిందపురంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా: యరపతినేని

మాచవరం, మేజర్‌న్యూస్

మాచవరం మండలం మోర్జంపాడు గ్రామంలో గురజాల నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. మొదటగా మోర్జంపాడు గ్రామం నందు మహిళలు హారతులతో నాయకులు కార్యకర్తలు యువత భారీ ఎత్తున ట్రాక్టర్ ర్యాలీతో యరపతినేని కి స్వాగతం పలికారు .గ్రామంలో కొలువైయున్న గంగమ్మ దేవస్థానం నందు పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో వేచివున్న ప్రజలకు అభివాదం చేస్తూ ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని ని, నరసరావుపేట ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ని గెలిపించాలని ఎన్నికల ప్రచారం చెయ్యటం జరిగింది. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రచారంలో "సైకిల్ గుర్తుపై" ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ప్రజలందరిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు జంగా వెంకట కోటయ్య , సీనియర్ నాయకులు డా. వున్నం నాగ మల్లేశ్వరరావు , టిడిపి మండల పార్టీ కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు , జనసేన మండల



పార్టీ కన్వీనర్ బొమ్మ శ్రీనివాసరావు మరియు మోర్జంపాడు గ్రామంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు మాచవరం మండలంలోని వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొనడం జరిగింది.

# చదలవాడ అరవింద బాబుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

నరసరావుపేట, మేజర్‌న్యూస్

మూడు దశాబ్దాలకు పైగా ప్రజలకు వైద్యంతో సేవలందించిన నాన్నకు ప్రజల పై ప్రేమ చూశారని.. ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకుని ప్రజాసేవకు అవ కాశం కల్పించాలని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డా.చద లవాడ అరవింద బాబు తనయుడు డా??ఆదిత్య విన్నవించారు. ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పట్టణంలోని 23వ వార్డులో డా??చదలవాడ అరవింద బాబు తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైద్యునిగా ప్రజలకు అందిం చిన సేవలు,సేవ నీరతిని గమనించాలని కోరారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా.. ప్రజలకు దూరం కాలేదని,కష్టబడి సంపాదించిన ఆస్తుల్ని అమ్ముకుని మరీ ప్రజల కోసం పని చేసారన్నారు. ప్రభుత్వం పట్టించుకోని సమస్యలను సైతం సొంత ఖర్చులతో పరిష్కరించారని పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నిరంతరం నమ్మి ఆ బాటలోనే అడుగులు వేశారని అన్నారు. అనంతరం ఎన్డీఏ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో,సూపర్ 6 పథకాలను,తద్వారా కలిగే ప్రయోజ నాలను గడపగడపకు వివరించారు. డమ్మి ఈవీఎం మెషిన్ తో వోటింగ్ పైన అవగాహన కల్పించారు. అలానే స్థానికంగా ఉన్న పలు హాస్పిటల్స్ ని



సందర్శించి వారి యాజమాన్యంతో మమేకమయ్యా రు. కలిసికట్టుగా అభివృద్ధికై అడుగులువేదాం అని పిలుపునిచ్చారు. కూటమి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి యువతకు ఉద్యోగాలు పేదలకు సంపద సృష్టి జరుగుతుందని డా??ఆదిత్య వివరించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులతో పాటు టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమం చంద్రబాబు విజన్: డా,,అమూల్య ప్రచారం

నరసరావుపేట, మేజర్‌న్యూస్

చంద్రబాబు అంటే అభివృద్ధి,సంక్షేమం,విజన్. జగన్ రెడ్డి అంటే.. అంతులేని అవినీతి, అరాచకం,దుర్మార్గాలేనని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డా??చదలవాడ అరవింద బాబు కుమార్తె డా??అమూల్య పేర్కొన్నారు. నరసరావుపేట పట్టణ శివారు ప్రాంతమైన శ్రీనివాస గిరిజన కాలనీలో డాక్టర్ రాంప్రసాద్,స్థానిక నాయకులు కడియాల తాండవ కృష్ణ,ముప్పాళ్ళ నాగేశ్వరరావు,ఎర్ర మాసు ఆంజనేయులు,మానకొండ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చాక తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెడతానని చెప్పి యువతకు అండగా నిలిచిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనన్నారు. అదే సమయంలో రాష్ట్రం లోని యువత జీవితాలను చిత్తు చేస్తున్న గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యంపై వంద రోజుల్లో ఉక్కుపాదం మోపి డ్రగ్, గంజాయి ఫ్రీ స్టేట్‌గా ఏపీని మారు స్తానని ప్రకటించిన సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్రమే నన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించగల నాయకత్వం కూటమితో మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. ఎన్డీఏను గెలిపించుకుం దాం. రాష్ట్రాన్ని



అభివృద్ధి బాటలో నడిపించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాల గురించి గడపగడపనా వివరించారు. మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బాబుతోనే రాష్ట్రం బాగు అంటూ డా??అమూల్య ఇంటంటికీ వెళ్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవ వార్డులో పర్యటించిన డాక్టర్ అమూల్య



నరసరావుపేట మేజర్‌న్యూస్: స్థానిక ఎమ్మెల్యే ఉంటున్న మూడవ వార్డులో పర్యటించిన డాక్టర్ అమూల్య అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్న ముస్లిం మైనారిటీలు చూస్తే ఎక్కువ ఓట్లు మెజారిటీ లో ఉన్న వైసిపి, ఈ సారి జనసేన మరియు బిజెపిల కలయికతో మూడో వార్డులో మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న డాక్టర్ అమూల్య. అలాగే అనేక విధాలుగా కథనాలు వస్తున్న జనసేనకు మరియు తెలుగుదేశానికి మింగుడు పడడం లేదు అనే వార్తలకు తిప్పి కొడుతూ ఈరోజు మూడో వార్డులో మాకు సహకరించిన జనసేనపార్టీ కార్యకర్తలకు నాయకులను చూస్తే వారందిస్తున్న సహకారం చూస్తే అర్థమవుతుంది జనసేన టిడిపి మరియు బిజెపి ఒకటేనని ముఖ్యంగా వారందరికీ నా తరపు నుంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. పల్నాడు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి షేక్ అద్రుఫ్ మాట్లాడుతూ 2019లో మూడవ వార్డులో 290 ఓట్లు వైసీపీకి మెజారిటీ రాగా ఈసారి పవన్ కళ్యాణ్ గారు చెప్పినట్లు ఓట్లు చీలనివ్వను అనే నినాదంతో 300కు పైగా మెజారిటీ సాధించి అరవిందు బాబుకి మరియు కృష్ణదేవరాయలు కి గిఫ్ట్ గా ఇవ్వబోతున్నాము అన్నారు. మూడో వార్డులో జనసేన సహకారం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని ముఖ్యంగా జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. కోడెల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మూడో వార్డులో తమకు సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒప్పిచర్ల గ్రామ సర్పంచ్ గా రామదేని లక్ష్మీ ఆంజనేయులు బాధ్యతలు స్వీకరణ



కారంపూడి మేజర్‌న్యూస్: ఒప్పిచర్ల పంచాయతీ సర్పంచ్ గా రామినేని లక్ష్మీ ఆంజనేయులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు గతంలో ఆరోగ్యం బాగోలేక సెలవు పెట్టడంతో ఇరికి దిండ్ల రమణ కొండలకు ఇన్చార్జి బాధ్యతలను అప్పటి జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. రామిదేని లక్ష్మీ ఆంజనేయులు ఆరోగ్యం బాగా ఉందని వైద్యుల ద్వారా ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకొని ఎంపీడీవోకు సమర్పించారు ఈ నేపథ్యంలో మళ్లీ సర్పంచిగా రామినేని లక్ష్మీ ఆంజనేయులు కు బాధ్యతలు ఒకటి రెండు రోజుల్లో జిల్లా అధికారులు ఇవ్వనున్నట్లు సమాచారం ఇది ఇలాగ ఉండగా రామినేని లక్ష్మీ ఆంజనేయులు సమర్పించిన ఫిట్నెస్ సర్టిఫికెట్ జిల్లా అధికారులకు పంపటం జరుగుతుందని తదుపరి చర్యలు జిల్లా అధికారులే చేపడతారని ఈ సందర్భంగా ఎంపీడీవో మీడియాకి తెలిపారు ఎంపీడీవో ని కలిసిన వారిలో మాజీ ఎంపీపీ పంగులూరు చిన్న వెంకట నరసయ్య మాజీ ఎంపీటీసీ ఓగూరు రామయ్య ఇతర వైసిపి నాయకులు రామినేని లక్ష్మీ ఆంజనేయులుకు శుభాకాంక్షలు తెలిపారు.

# మూడవ వార్డులో పర్యటించిన డాక్టర్ అమూల్య



నరసరావుపేట మేజర్‌న్యూస్: స్థానిక ఎమ్మెల్యే ఉంటున్న మూడవ వార్డులో పర్యటించిన డాక్టర్ అమూల్య అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్న ముస్లిం మైనారిటీలు చూస్తే ఎక్కువ ఓట్లు మెజారిటీలో ఉన్న వైసిపి, ఈ సారి జనసేన మరియు బిజెపిల కలయికతో మూడో వార్డులో మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న డాక్టర్ అమూల్య. అలాగే అనేక విధాలుగా కథనాలు వస్తున్న జనసేనకు మరియు తెలుగు దేశానికి మింగుడు పడడం లేదు అనే వార్తలకు తిప్పి కొడుతూ ఈరోజు మూడో వార్డులో మాకు సహకరించిన జనసేన పార్టీ కార్యకర్తలకు నాయకులను చూస్తే వారందిస్తున్న సహకారం చూస్తే అర్థమవుతుంది జనసేన టిడిపి మరియు బిజెపి ఒకటేనని ముఖ్యంగా వారందరికీ నా తరపు నుంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. పల్నాడు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి షేక్ అద్రుఫ్ మాట్లాడుతూ 2019లో మూడవ వార్డులో 290 ఓట్లు వైసీపీకి మెజారిటీ రాగా ఈసారి పవన్ కళ్యాణ్ చెప్పినట్లు ఓట్లు చీలనివ్వను అనే నినాదంతో 300కు పైగా మెజారిటీ సాధించి అరవిందుబాబుకి, కృష్ణదేవరాయలుకి గిఫ్ట్‌గా ఇవ్వబోతున్నాము అన్నారు. మూడో వార్డులో జనసేన సహకారం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని ముఖ్యంగా జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. కోడెల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మూడో వార్డులో తమకు సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జనసేన మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి:ఆర్డివో



గురజాల, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికలలో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని గురజాల ఆర్డివో రమణకాంత్ రెడ్డి సూచించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగికి, అధికారులకు పోలీసు సిబ్బందికి, నాన్ గవర్నమెంట్ ఉద్యోగులు, డ్రైవర్లు, క్లీనర్లు, కండక్టర్లు, వీడియోగ్రాఫర్లు, అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకునేందుకు అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ఇతర జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు వారి పని చేసే దగ్గర ఓటు హక్కు వినియోగించుకోవచ్చని, పల్నాడు జిల్లాలో పనిచేసే ఉద్యోగులందరూ 5వ తేదీ నుండి 9వ తేదీ లోపు వారి నియోజకవర్గానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. మే 5న పి.ఓ., ఏ.పి.ఓ., ఓ.పి.ఓల, మే 6న పోలీస్ సిబ్బందికి, మే 7న డ్రైవర్లు, క్లీనర్లు, వీడియోగ్రాఫర్లు, అత్యవసర సర్వీసులలో పని చేసే 33 శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సదుపాయం కల్పించడం జరిగిందని చెప్పారు. 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

# ప్రజలు ధైర్యంగా ఉండండి: సిఐ శరత్‌బాబు



మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలో గల పార్క్ సెంటర్ నందు పట్టణ సీఐ శరత్ బాబు ప్రజలకు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. అందులో భాగంగా సీఐ మాట్లాడుతూ మరొక పది రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నాయని ప్రజలు మీకు ఇష్టమైన పార్టీకి ఓటు వేసుకోవచ్చు అని ,అది రాజ్యాంగం మీకు ఇచ్చిన హక్కు అని, ఎవరికీ భయపడవలసిన అవసరం లేదని దానికి భంగం కలిగిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఎవరైనా డబ్బులు, మద్యం లాంటివి పంపిణీ చేస్తుంటే వారి సమాచారం పోలీసులకు అందించాలన్నారు. వారు ఎంతటి వారైనా చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ ధైర్యంగా ఉండాలని మీ సంరక్షణ కోసమే పోలీసు వ్యవస్థ ఉందని కేంద్ర పోలీసు బలగాలు కూడా ఎలక్షన్ వరకు ఇక్కడే ఉంటారని,ఎవరు భయపడవద్దని ధైర్యంగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని మీకు ఏదైనా సమస్య వస్తే 100 కు డయల్ చేయండి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో 30వ వార్డులో టీడీపీలోకి చేరిన వైసీపీ నేతలు



నరసరావుపేట మేజర్ న్యూస్: నరసరావుపేట పట్టణ గ్రామాల నుండి ఎలక్షన్ కోడ్ వచ్చిన రోజు నుండి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై అధికార పార్టీ నేతల తిరుగుబాటు ప్రారంభమైందని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో 30 వ వార్డుకు చెందిన వైసీపీ కుటుంబాలు చదలవాడ అరవింద బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. అందరికీ చదలవాడ సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి అరాచకాలు,ఆకృత్యాలకు కార్యకర్తల తిరుగుబాటు నిదర్శనం అన్నారు.పదేళ్లుగా గోపిరెడ్డి ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేకపోయిన..తన అవినీతికి అడ్డాగా మార్చడాన్నారు. వరుసగా కార్యకర్తలు పార్టీని వీడుతున్న కార్యకర్తలను చూసి బెంబేలెత్తుతున్నారు. నిసిగ్గుగా నియోజకవర్గాన్ని ఊడ్చేసిన విధానం చూసి కార్యకర్తలు ఈసాదించుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఈ సారి గోపిరెడ్డి గుండెల్లో గునపం దించేలా కూటమి గెలుపు ఉండబోతోందని చదలవాడ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్,మన్నవ మోహన్ కృష్ణ,కపిలవాయి విజయ్ కుమార్,చిన్నప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి తర్వాత విద్యావకాశాలు...



What is Next after Class 10th

**తెలుగు రాష్ట్రాలలో పదవ తరగతి ఫలితాలు వెలువడ్డాయి. తరువాత ఏం చదవాలనే దానిపై విద్యార్థులు దృష్టి సారించారు. తోటి స్నేహితులు తీసుకున్నారు కదా! అని ఆసక్తి లేకుండా ఏదో ఒక కోర్సులో జాయిన్ అయితే భవిష్యత్తు అయోమయంగా, గందరగోళంగా మారే ప్రమాదం ఉంది. పదో తరగతి తర్వాత ఏ కోర్సులు ఉంటాయి..ఏ కోర్సు తీసుకుంటే కెరీర్ బాగుంటుంది? ఏ రంగంలో ఎటువంటి అవకాశాలు ఉంటాయి? వంటి వివరాలు తెలుసుకుందాం...**

పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ జీవితంలో కీలక దశలో ఉన్నారు. ఇపుడు విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా కెరీర్‌ను ఎంపిక చేసుకోవాలి. టీచర్లు, పెద్దల నుంచి సరైన సలహాలు, సూచలను తీసుకొని అన్ని కోణాల్లో ఆలోచించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. ఏ మాత్రం తప్పుడు నిర్ణయం తీసుకున్నా జీవితమంతా బాధపడవల్సి ఉంటుంది. ముందుగా పదో తరగతి తర్వాత గల వివిధ కోర్సుల వివరాలు తెలుసుకుందాం...

**ఇంటర్మీడియట్**

పదో తరగతి తరువాత ఎక్కువమంది విద్యార్థులు ఎంచుకునే కోర్సు ఇంటర్మీడియట్. ఇంటర్ పూర్తి చేసి ఇంజనీర్ లేదా డాక్టర్ కావాలనేది చాలా మంది విద్యార్థుల కల. నేడు కార్పొరేట్ కళాశాలలు పెరిగి పోవటం వల్ల విద్య పూర్తిగా వ్యాపారీకరణ చెందింది ఎంపీసీ లేదా బైపీసీ గ్రూపులు మాత్రమే ఆఫర్ చేస్తున్నాయి. ముందుగా ఇంటర్మీడియట్ తర్వాత గ్రూపులు వివరాలు తెలుసుకుందాం..

**ఇంటర్ గ్రూపులు-**

**ఎంపీసీ గ్రూపు:** ఇంజనీర్‌గా కెరీర్‌లో స్థిరపడాలనుకునే వారు ఇంటర్మీడియెట్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో ఎంపీసీ గ్రూపులో చేరొచ్చు. ఇంటర్ తర్వాత ఐఐటీ-జేఈఈ, ఎంసెట్, వంటి ఎంట్రన్ రాసి ఇంజినీరింగ్ కాలేజీల్లో సీటు సంపాదించవచ్చు. లేదా బీఎస్సీ, ఎమ్మెస్సీ వంటి ఉన్నత విద్యను అభ్యసించవచ్చు.

**బైపీసీ:** బైపీసీ గ్రూపులో బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులుంటాయి. వైద్య వృత్తిలో స్థిరపడాలనుకునే వారు ఎంచుకునే గ్రూప్ ఇది. బైపీసీ తర్వాత నీట్ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్‌లో చేరి డాక్టర్ అవవచ్చు.

**సీఈసీ, ఎంఈసీ:** సీఈసీ గ్రూపులో సివిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులుంటాయి. ఎంఈసీ గ్రూపులో మ్యాథమెటిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులుంటాయి. ప్రస్తుత కార్పొరేట్ యుగంలో ఈ కోర్సులకు మంచి డిమాండ్ ఉంది. వ్యాపార వ్యవహారాలు, గణాంకాల విశ్లేషణపై ఆసక్తి ఉన్నవారు సీఈసీ, ఎంఈసీ గ్రూపులను ఎంపిక చేసుకోవచ్చు. కామర్స్‌లో నైపుణ్యాలున్న వారు చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ, కంపెనీ సెక్రటరీ వంటి ప్రొఫెనల్ కోర్సుల్లో రాణించేందుకు ఈ గ్రూపులు అనుకులమైనది.

**హెచ్ఈసీ:** హెచ్ఈసీ గ్రూపులో హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్ సబ్జెక్టులుంటాయి. ఉన్నతవిద్య మాత్రమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల (సివిల్స్, గ్రూప్స్) సన్నద్ధతకు ఈ గ్రూపు అనుకూలమైనది.

**పాలిటెక్నిక్**

పదవ తరగతి తరువాత విద్యార్థులకు త్వరగా ఉద్యోగం, ఉపాధి లభించాలంటే అన్నింటికన్నా సులువైన మార్గం పాలిటెక్నిక్ కోర్సు చేయడం. చిన్న వయసులోనే ఉన్నత ఉద్యోగాలు, అత్యున్నత సాంకేతిక విద్యకు ఈ కోర్సులు బలమైన పునాదులు వేస్తాయి. పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా ఈ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. ఈ పరీక్షను స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ నిర్వహిస్తోంది. ఇందులో సాధించిన ర్యాంకు ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్‌కండీషనింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్ వంటి కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన వారు ఇంజనీరింగ్ బ్యాచిలర్ డిగ్రీ (బీటెక్/బీఈ) కోర్సుల్లో నేరుగా రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాలు పొందవచ్చు. దీనికి ECET రాయాల్సి ఉంటుంది. డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన వారు స్వయం ఉపాధిని కూడా పొందొచ్చు.




**అగ్రికల్చర్ పాలిటెక్నిక్**

అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కోర్సుల కాల పరిమితి రెండేళ్లు. డిప్లొమా ఇన్ అగ్రికల్చర్, డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమాలలో ప్రవేశాలు పొందాలంటే పదో తరగతి మాత్రమే అర్హత. దీనికి అగ్రి పాలీసెట్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ అర్హత పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ కోర్సులు పూర్తిచేసిన వారికి ఎరువులు, పురుగు మందులు, విత్తనాల సంస్థలు వంటివాటిలో ఉద్యోగాలు లభిస్తాయి.

**ట్రిపుల్‌ఐటీలు**

ఇంటర్‌తోపాటు ఇంజినీరింగ్ విద్య ఆరేళ్లు ఉచితంగా చదువుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ట్రిపుల్‌ఐటీలు ఉన్నాయి. పదో తరగతిలో సాధించిన గ్రేడ్ పాయింట్లు లేదా పరీక్షలో చూపిన ప్రతిభతో వీటిలో ప్రవేశాలు పొందవచ్చు.

**రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ....**

రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ చదవవచ్చు. ప్రవేశపరీక్ష ఆధారంగా విద్యార్థులను వీటిలో చేర్చుకుంటున్నారు. వీటిలో ప్రవేశం లభిస్తే ఉచిత విద్యతో పాటు హాస్టల్ వసతి కూడా కల్పిస్తారు.

**ఐటీఐ/ఇండస్ట్రియల్ ట్రైనింగ్**

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్‌లు సాంకేతిక రంగంలో శిక్షణ ఇస్తాయి. ఇవి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ (డీజీఈటీ) పర్యవేక్షణలో పనిచేస్తున్నాయి. మూడు నెలల నుంచి మూడేళ్ల కాల పరిమితి గల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, ప్లంబర్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, టర్నర్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్ తదితర కోర్సులు చదవవచ్చు. ఈ కోర్సులు పూర్తయ్యాక అప్రెంటీస్‌గా పనిచేయవచ్చు. ఈ విధమైన కోర్సులను పూర్తిచేసిన వారికి స్వయం ఉపాధి అవకాశాలతో పాటు రైల్వే, ఆర్మీ, పోలీసు, పారా మిలిటరీ తదితర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాలుంటాయి.

ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభ గల విద్యార్థులకు త్వరగా ఉపాధి పొందాలంటే సాంకేతిక విద్య అభ్యసించటం ఉత్తమ మార్గం. సాంకేతిక విద్య కోసం అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ఉన్నాయి. అలాగే అనేక ప్రభుత్వ ఐటీఐలు కూడా ఉన్నాయి. ఒకేషనల్ కోర్సులు కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే అందిస్తున్నారు.

**వొకేషనల్ కోర్సులు**

ఇంటర్మీడియెట్ వొకేషనల్ కోర్సులు రెండేళ్ల కాల వ్యవధిగల కోర్సులు. క్రాప్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్, అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆఫీస్ అసిస్టెన్స్‌షిప్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, మెకానికల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ వంటి గ్రూపులు అందుబాటులో ఉన్నాయి. ఇంటర్ వొకేషనల్ కోర్సుల్లో టెక్నికల్ గ్రూపుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు నేరుగా పాలిటెక్నిక్ సెకండియర్‌లో ప్రవేశం పొందవచ్చు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహించే అప్రెంటీస్ పరీక్ష రాసే అవకాశం ఈ కోర్సులు చదివిన ఐటీఐ విద్యార్థులకు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన రైల్వేలు, గెయిల్, సెయిల్ వంటి భారీ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చు.

**పారామెడికల్ కోర్సులు**

వైద్య రంగంలో పారామెడికల్ కోర్టులకు విపరీతమైన డిమాండ్ ఉంది. పదవ తరగతి తర్వాత పారామెడికల్ కోర్సులలో డిప్లమా లేదా సర్టిఫికెట్ చేయడం ద్వారా సత్వరం ఉపాధి పొందవచ్చు. నర్సింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపీ, ఆప్తాలజీ రేడియో థెరపీ, ఈసీజీ టెక్నాలజీ వంటి వాటిలో సర్టిఫికెట్ డిప్లమా కోర్సులు చేయవచ్చు.

**స్వయం ఉపాధి పథకాలు**

పదవ తరగతి తరువాత స్వల్ప కాల వ్యవధి గల అనేక స్వయం ఉపాధి ఉపాధి పథకాలను ప్రభుత్వం అందిస్తోంది. శ్రామిక విద్యాపీఠాలు,సెట్విన్ వంటి సంస్థలు అనేక స్వల్పకాలిక కోర్సులను అందిస్తున్నాయి వీటిలో మల్టీమీడియా, కాల్ సెంటర్ ట్రైనింగ్, ఆఫీస్ ఆటోమేషన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్ , ఫోటోగ్రఫీ, రేడియో అండ్ టీవీ మెకానిజం, సెల్‌ఫోన్ మెకానిజం, ఫొటోగ్రఫీ వంటి కోర్సులు ఉన్నాయి. మహిళల కోసం ప్రత్యేకంగా టైలరింగ్, బ్యూటీషియన్ సాఫ్ట్ టాయ్స్ తయారీ వంటి కోర్సులు కూడా ఉన్నాయి ఈ కోర్సులన్నీ స్వల్ప ఫీజుతోను మరికొన్ని ఉచితంగాను ప్రభుత్వం అందిస్తోంది, ఈ కోర్సులను అభ్యసించిన యువత వెంటనే స్వయం ఉపాధి ద్వారా జీవితంలో నిలదొక్కుకోవచ్చు,

తల్లిదండ్రులు వివిధ కోర్సులు, వాటికి గల భవిష్యత్తు అవకాశాలు (ఉద్యోగ, ఉపాధి అవకాశాలు) గురించి తెలుసుకుని, తమ పిల్లలకు వివరించి వారి ఆసక్తిని గమనించి, అభిరుచికి అనుగుణంగా సరైన కోర్సులో చేరిపిస్తే వారికి మంచి భవిష్యత్తును కల్పించిన వారు అవుతారు.



- డా॥ వి.సతీష్




**కోర్సును ఎలా ఎంచుకోవాలి?**

కోర్సును ఎంచుకునే ముందు విద్యార్థులు తమ స్వీయ సామర్థ్యాలను విశ్లేషించుకోవాలి. ముందుగా ఏ అంశాల్లో ప్రావీణ్యం ఉందో గుర్తించి, ఆదిశగా అడుగు లేయాలి. ఒక సబ్జెక్టులో ఆసక్తి, ప్రావీణ్యం లేదనే కారణంతో ఇష్టం లేకుండా ఇంకో దాన్ని ఎంచుకోకూ డదు. ఇంజినీరింగ్‌పై ఆసక్తి ఉంటే ఎంపీసీని ఎంపికకోవచ్చు. బయాలజీని బాగా ఇష్టపడేవాళ్లు బైపీసీని ఎంచుకోవచ్చు కానీ మ్యాథ్స్‌పై భయంతో బైపీసీని తీసుకోకూడదు. సరైన కోర్సు ఎంపికలో ఈ క్రింది మూడు అంశాలు ముఖ్యమైనవి.

1. విద్యార్థి అభిరుచి 2. విద్యార్థి తెలివితేటలు
3. కుటుంబ ఆర్థిక పరిస్థితి

విద్యార్థులు తమ తల్లిదండ్రులు ఉపాధ్యాయులను సంప్రదించి తమ ఆసక్తికి, అభిరుచిలకు అనుగుణంగా ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని సరైన కోర్సును ఎంపిక చేసుకోవాలి.

# టీడీపీ గెలుపు ప్రజల గెలుపు

-ప్రజలందరూ సంతోషంగా జీవించటమే తెదేపా అజెండా
-మా దృష్టి అంతా ప్రజల సంక్షేమంపైనే
-ప్రజలను ఇబ్బంది పెట్టేవిధంగా మా పాలన ఉండదు: శ్రీకృష్ణదేవరాయలు




పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: నరసరావుపేట పట్టణ రూపురేఖలు మారుస్తాం.అని సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగు రేఖలు నింపుతామని నరసరావుపేట తెదేపా అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఎన్నికల సమీపంలో ఉన్నందున ప్రతి ఒక్కరు సైన్యం లా పనిచేయాలి నరసరావుపేట పట్టణంలోని 30,31,32,33,34 వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయలు, అరవింద్‌బాబు పర్యటించి మాట్లాడారు. ఎన్నికల్లో టీడీపీ గెలుపే ప్రజల గెలుపని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, చదలవాడ అరవింద్ బాబు అన్నారు. ఈరోజు నరసరావుపేట పట్టణంలోని 30,31, 32,33,34వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో లావు శ్రీకృష్ణదేవరాయలు, చదలవాడ అరవింద్‌బాబు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా జీవించేలా తెలుగుదేశం పాలన ఉంటుందన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా మా పాలన ఉండదని, అధికారంలోకి వచ్చిన తరువాత మా దృష్టి అంతా ప్రజల అభివృద్ధి, సంక్షేమంపైనే కేంద్రీకరిస్తామన్నారు. నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను డాక్టర్ అరవింద్ బాబు, జనసేన పార్టీ ఇంచార్జి సయ్యద్ జిలానీ గారు అందరం కలిసి తీసుకుంటామని వెల్లడించారు. వార్డుల్లో ఉన్న ప్రతి ఒక్కరిని కలుస్తూ ఉంటే వారందరూ ఈ సారి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఉవ్విల్లూరుతున్నారని తెలియజేసారు. నరసరావుపేట పట్టణ రూపురేఖలు మారుస్తామని హామీనిచ్చారు. మనం కొత్తగా హైవేలు తెచ్చుకున్నాము. బైపాస్ రోడ్లు తెచ్చుకున్నాము. భూ సమీకరణ చేపట్టాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అవుతుందని తెలియజేసారు. ప్రతీ గ్రామంలో, వార్డుల్లో సైడ్ కాల్వలు, డ్రైనేజ్ వ్యవస్థ, డ్రింకింగ్ వాటర్ సమస్యను పరిష్కరించడానికి ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నా మన్నారు. ఉమ్మడి కూటమి తీసుకురాబోతున్న సూపర్ సిక్స్ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని అన్నారు. ముస్లిం సోదరులు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని.. ఎన్ఆర్సి, 4 శాతం రిజర్వేషన్ మీద ఉమ్మడి కూటమి అండగా నిలబడుతుందని అన్నారు. నరసరావుపేట గడ్డమీద తెలుగుదేశంపార్టీ జెండా ఎగిరేందుకుతో ప్రతి ఒక్కరూ చేయాలని, ఎన్నికల చెరువులో ఉన్నందున ప్రతి ఒక్కరు సైన్యంలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# హోం ఓటింగ్ కోసం 15 బృందాలు నియామకం




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో 87 – మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 85 సంవత్సరములు పైబడిన వయసుకలిగిన వారు 212 ఓటర్లు, 40% పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగులు 240 ఓటర్లు, మొత్తంగా 452 ఓటర్లు హోమ్ ఓటింగ్‌ను ఎంపిక చేసుకుని ఉన్నారు. వీరి కొరకు 15 పోలింగ్ బృందాలను రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా %ూూూ% వారు నియమించారు. ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, ఒక సూక్ష్మ పరిశీలకులు, ఒక పోలీస్ సెక్యూరిటీ మరియు ఒక వీడియోగ్రాఫర్ ఉంటారు. ఈ బృందాలు 03/05/2024 నుండి 06/05/2024 వరకు రూట్ ప్లాన్ ప్రకారం ఓటర్ల ఇంటికి వెళ్ళి ఓటింగ్ ప్రక్రియ నిర్వహించెదరు. ఎవరైనా వారి ఇంటి వద్ద లేనట్లయితే మరల 07/05/2024 నుండి 08/05/2024 వరకు మరియొక సారి వారి ఇంటికి వెళ్ళుదురు.

ఈ బృందాలకు తగు శిక్షణ రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో ఇవ్వబడింది. పోటీలో నున్న అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజంట్స్, బూత్ లెవెల్ ఏజంట్స్ ఈ ప్రక్రియ గమనించడానికి హాజరుకావచ్చు.

# వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు



వినుకొండ మేజర్‌న్యూస్:పట్టణంలోని 3 వార్డు ఇందిరానగర్ నుండి వైసీపీ ని వీడి టీడీపీ లోకి దాదాపు 35 కుటుంబాలు చేరటం జరిగింది.వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీవీ ఆంజనేయులు సతీమణి,శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో అభివృద్ధి సూన్యమని, చంద్రబాబు ప్రభుత్వం లో అభివృద్ధి జరిగిద్దని నమ్మి పార్టీ లోకి వచమని అన్నారు. మక్కెన లీలావతి మాటాడుతూ అభివృద్ధి అనేది చంద్రబాబుతోనే సాధ్యమని, చంద్రబాబు ప్రభుత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తూ సస్యశ్యామలంగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి:యరపతినేని



మాచవరం మేజర్‌న్యూస్:రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి అని గురజాల నియోజకవర్గం కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు మండలంలోని మొర్జంపాడు గ్రామంలో ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావును నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు 2014. 2019. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు 20కోట్లతో అభివృద్ధి చేశామ న్నారు బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం కు తాగునీరు వసతి కల్పించడం జరిగిందన్నారు వైసిపికి151 సీట్లు వస్తే రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగించారు అని అన్నారు గురజాల నియోజకవర్గంలో 11 మందిని టిడిపి నాయకులు చంపించారన్నారు 8 మంది పిల్లల్ని అక్రమ మైనింగ్ కుంటలో పడి చనిపోవడం జరిగింది మొర్జం పాడులో బీసీ నాయకులపై దాడి చేశారని ఆయన అన్నారు. మండలంలో డ్రింకింగ్ వాటర్ అన్ని గ్రామాలకు అందజేస్తామని ఆయన అన్నారు ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా ప్రజలు నష్టపోతారని అన్నారు. జగన్ పాలనలో రాజధానిలో సచివాలయం ప్రభుత్వ కార్యాలయాలు తాకట్టు పెట్టుకోవడమే జగన్ పాలన అన్నారు మన ఆస్తిని ప్రభుత్వం తీసుకునే హక్కు లేదని మన రాష్ట్రంలో పరిశ్రమలు వస్తే వాటిని ఎలా కొట్టారని ఆయన అన్నారు టిడిపి అధికారంలోకి రాగానే 20లక్షల మందికి ఉద్యో గాలు కల్పన ల్యాండ్ టైటిల్ ఆక్టివ్వును రద్దు చేస్తామని అన్నారు నియోజకవర్గంలో 1,50 మందికి బీమా చేయడం జరుగుతుందన్నారు బీసీలకు ప్రత్యేక చట్టం తీసుకురావటం జరుగుతుందన్నారు టిడిపి అధికారంలోకి వస్తే 4000 పెన్షన్ ఇస్తామంటే వైసిపి 2028లో 3500 పెన్షన్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు గురజాల కేంద్రం గా పల్నాడు జిల్లాలను చేయడం జరుగుతుందన్నారు. జంగా కృష్ణమూర్తి 2019లో ఎమ్మెల్యే టికెట్ కాసు మహేష్ రెడ్డికి త్యాగం చేస్తే కాసు మహేష్ రెడ్డి జంగ కృష్ణమూర్తిని అవమానపరిచే న్నారు ప్రభుత్వ మనది



అధికార మనది అభివృద్ధి మనదేనని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడికంచెల వెంకటేశ్వర్లు ఉన్నం నాగ మల్లికార్జునరావు పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య మాజీ కన్వీనర్లు ఎడ్లపల్లి రామారావు కొల్లి కృష్ణమూర్తి మాలపాటి మల్లయ్య ఎస్సీ సెల్ కాశీ మాల సూరిబాబు సర్పంచులు గుదే రామారావు యామని రామారావు చల్లపల్లి నరసింహారావు పి.నరసింహారావు శివ పార్వతి సాంబశివరావు నలుగు తుల శ్రీనివాసరావు మండల తెలుగు యువత షేక్ హసన్ వలి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.